నేటి కందం- నేటికి అందం

మిక్కిలి విశేషములతో
మక్కువలను బెంచు రీతి మాన్యత గలుగన్
గ్రక్కున పదుగురు మెచ్చగ
చక్కగ గిన్నీసు మొదటి సంచిక వచ్చెన్

(10-8-1955 గిన్నీస్ వరల్డ్ రికార్డు మొదటి సంచిక విడుదలైన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210




# నేటి నిజం


తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com



చురక

రాజకీయ యువరక్తం
రావాలని అంటరు
తప్పుకోక వృద్ధ ఘనులే
తలుపుకడ్డముంటరు
పైనుండి క్రిందివరకు
పోతేకదా పాతనీరు
పవర్ ఫుల్ ఉరకలెత్తి
ప్రవేశించు కొత్తనీరు

-వేల్పుల నారాయణ
9440433475





హైదరాబాద్ మంగళవారం 27-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:21 పేజీలు:6 వెల: రూ.1/-


## రాయదుర్గం మల్కం చెరువు వద్ద ఆక్రమణల కూల్చివేత



హైదరాబాద్ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాయదుర్గం మల్కం చెరువు వద్ద ఆక్రమణలను శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది కూల్చివేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన భవనాలను సోమవారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేస్తున్నారు అధికారులు. ఎకరా భూమిలో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిని తొలగిస్తున్నారు. ఇంట్లో ఉన్న వారిని బయటికి పంపించి ఇంటిని కూల్చేస్తున్నారు. అయితే, తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటిసులు కూడా ఇవ్వకుండా 40 సంవత్సరాలుగా పైగా ఉంటున్న తమ ఇంటిని కూల్చేస్తున్నారు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటు

### – కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూ డిల్లీ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ );కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటిం చారు. ప్రధాని నరేంద్రమోడీ విజన్ ప్రకారం లద్ధాఖ్ అభివృద్ధి, శ్రేయస్సును కాంక్షిస్తూ ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని అమిత్ షా చెప్పారు. లద్ధాఖ్‌లో జన్స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని షా చెప్పారు.


## కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూ డిల్లీ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ );కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటిం చారు. ప్రధాని నరేంద్రమోడీ విజన్ ప్రకారం లద్ధాఖ్ అభివృద్ధి, శ్రేయస్సును కాంక్షిస్తూ ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని అమిత్ షా చెప్పారు. లద్ధాఖ్‌లో జన్స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని షా చెప్పారు.


## త్వరలో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం-రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 26:నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు చెప్పారు.

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు రేవంత్ చెక్కులు అందజేశారు. ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన 135 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున అందజేశారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. మెయిన్స్లో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

"చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి



అవకాశాలు కోల్పోతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం. అంతేకాకుండా యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసింది. 10, 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ ఛాన్సలర్లను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు." అని రేవంత్ అన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో అభ్యర్థులకు ఇలా సాయం చేయడం మొదటిసారి అన్నారు. అభ్యర్థులకు ఎంతోకొంత సాయం చేయాలన్న ఉద్దేశంతో చెక్కుల పంపిణీ చేస్తున్నామంటూ డిప్యూటీ సీఎం చెప్పారు. ఇది రాష్ట్రానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

### –బస్సులో నుంచి దింపి 23 ప్రయాణికులను కాల్చి వేత

న్యూ డిల్లీ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పాకిస్తాన్ లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. బస్సును ఆపి ప్రయాణికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ దారుణ సంఘటన బలూచిస్తాన్‌లోని ముసాఖేల్ జిల్లాలో చోటుచేసుకుంది. ముసాఖేల్‌లోని అంతర్-ప్రాంతీయ రహదారిలో బస్సును అడ్డగించిన ముష్కరులు.. అందులోని ప్రయాణికులను కిందకు దింపి వారిని తనిఖీ చేసిన తర్వాత కాల్పులకు పాల్పడ్డారని.. ఈ ఘటనలో 23 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. చనిపోయిన వారందరూ పంజాబ్‌కు చెందిన వారిగా గుర్తించినట్లు తెలిపారు. గతంలోనూ పంజాబ్‌కు చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి సంఘటన చోటుచేసుకున్నాయి.

ఏప్రిల్‌లో, ముష్కరులు నోష్కి సమీపంలో బస్సు నుండి తొమ్మిది మంది ప్రయాణికులను దించి, వారి ఎఆ కార్డులను తనిఖీ చేసిన తర్వాత కాల్చి చంపారు. మళ్లీ దాదాపు నాలుగు నెలల తర్వాత ముసాఖేల్ లో ఇలాంటి దాడి జరిగింది.గత ఏడాది అక్టోబర్‌లోనూ బలూచిస్తాన్‌లోని కెచ్ జిల్లాలో ఉన్న టర్బాత్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కార్మికులను గుర్తుతెలియని ముష్కరులు కాల్చి చంపారు. బాధితులందరూ దక్షిణ పంజాబ్‌లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. వారి జాతి నేపథ్యం ఆధారంగా ముష్కరులు ఈ హత్యలు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ స్థలాలు పేదవాడికే దక్కాలి

### -బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే సహించేది లేదు
### -అధికారులను తలెత్తుకునేలా చేస్తా
### -రెవెన్యూ, గృహనిర్మా ణం, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రభుత్వ స్థలాలు పేదవాడికే దక్కాలని, బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే సహించేది లేదని, తప్పు చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని రెవెన్యూ, గృహనిర్మా



ణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్డీ లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో సమావేశమైన ఆయన శాఖ పనితీరుపై సమీక్ష జరిపారు. దీంతోపాటు అధికారులతో ముఖాముఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందు కు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పని చేయాలని మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్ర జలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాల అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛార్జీలు తదితర మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ అవసరాలను త్వరలో క్లియర్ చేస్తామని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ శాఖకు శాశ్వత ప్రభుత్వ భవనాల ఆవశ్యకతను మం త్రి ప్రస్తావిస్తూ,త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నామని, దీని కింద అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో ప్రభుత్వ భవనాల్లో పనిచేయడం ప్రారంభిస్తాయని మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న మంచి విధానాలను మన రాష్ట్రంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీలను అవలంభించాల్సిన అవసరాన్ని ఆయన తెలియచేశారు. ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. 2014లో రూ.2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గతేడాది 14,588 కోట్లకు చేరుకుందని, మంత్రి మార్గదర్శకత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను మంత్రి విడుదల చేశారు.

అధికారులను తలెత్తుకునేలా చేస్తా

కొందరు అధికారుల పనితీరు బాగాలేదని, అధికారుల పనితీరు మార్చుకోకపోతే ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకోక తప్పదన్నారు. అధికారులు మానవత్వంతో పనిచేయాలని, రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తనకు ఎవరి మీద కోపం లేదని, ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలను నిరంతరం పర్యవేక్షిస్తుంటానని, అధికారులను తలెత్తుకునేలా చేస్తానని మంత్రి పొంగులేటి చెప్పారు. ఇక అధికారుల పదోన్నతులు, బదిలీల విషయంలో ఎవరి ప్రమేయం అవసరం లేదని,రాజకీయ నాయకుల పైరవీలతో వచ్చినా వృథా ప్రయాసే అవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. అన్నీ తానే చూసుకుంటానని, ఎవరైతే శాఖకు మంచి పేరు తీసుకొస్తారో వారిని గుర్తిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే తమిళనాడులోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో అవలంభిస్తున్న విధానాలను అధికారులు అధ్యయనం చేశారని, త్వరలో కర్ణాటక, మహారాష్ట్రల్లోనూ అధికారులు అధ్యయనం చేసి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వాలని మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఐజిలు, డిఐజిలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్పోర్ట్ డే పోస్టర్, టీ షర్ట్స్ ఆవిష్కరణ ...



హైదరాబాద్, ఆగష్టు 26:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబందించి పోస్టర్ , టీ షర్ట్స్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నేడు ఎల్బీ స్టేడియంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సలహాదారుడు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ ,ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ నెల 29 న ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా స్పోర్ట్స్ డే లో భాగంగా పోస్టర్, లోగోఆవిష్కరించామన్నారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా క్రిడలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. ఇటీవల కొరియా దేశం వెళ్ళినప్పుడు అక్కడ క్రీడా సంస్థలు క్రీడాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన తరువాత, తెలంగాణలో కూడా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. 29 నాడు గచ్చిబౌలి స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేస్తారని తెలిపారు.అన్ని జిల్లాల్లో క్రీడా దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని., ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసిన తల్లిదండ్రుల స్పందన ముఖ్యం పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు.. శివసేన రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అయ్యారని.. స్పోర్ట్స్ కోసం పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు జరుగుతుందని.. కరీంనగర్ లో కూడా స్పోర్ట్స్ స్కూల్ ఉందని., స్పోర్ట్స్ కార్యక్రమానికి తెలంగాణ సమాజం మద్దతు ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

## హైదరాబాద్‌లో మత్తు కలకలం!

### –8.5 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
### –కారు, మూడు సెల్‌ఫోన్లు సీజ్
### –ముగ్గురు నిందితుల అరెస్టు

హైదరాబాద్, ఆగష్టు 26:హైదరాబాద్ నగరం- బోయిన్‌పల్లి పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో హైదరాబాద్ పోలీసులు, నార్కోటిక్ బ్యూరో జాయింట్ ఆపరేషన్ చేశారు. రూ.8.5 కోట్ల విలువైన 8.5కిలోల ఎఫిటమిన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఒక కారు, మూడు సెల్?ఫోన్లు సీజ్ చేశారు. అరెస్టయిన వారిలో పెడ్లర్ నాగరాజు, వినోద్ కుమార్, శ్రీశైలం ఉన్నారు.

### డ్రగ్స్ అమ్ముతున్న నైజీరియా మహిళ..

డ్రగ్స్ అమ్ముతున్న నైజీరియాకు చెందిన ఓ మహిళను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతో పాటు ఉన్న నలుగురు పరారయ్యారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితురాలి నుంచి 50గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొకైన్?ను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి తీసుకొచ్చి హైదరాబాద్?లో సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## 25 మంది నక్సలైట్లు లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్, ఆగష్టు 26 : ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 25 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురి తలలపై మొత్తంగా రూ.28లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసే వారని, వీరిలో ఇద్దరు మహిళలు సైతం ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. శంబటి మద్కం (23), జ్యోతి పునెం (27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8లక్షల చొప్పున రివార్డు ఉందన్నారు.

శంబటి అనే మహిళ 2012 నుంచి ఉద్యమంలో చురుగ్గా ఉండేవారని, 2020లో సుక్మా జిల్లాలో, 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమె పాత్ర ఉందని తెలిపారు.

విష్ణు కర్తమ్ అలియాస్ మోను, జైదేవ్ పొడియంలపైనా రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. మావోయిస్టు భావజాలం పట్ల నిరాశ, ఉద్యమ నేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.

తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ.25వేలు చొప్పున సాయంతో పాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 170వంది సరెండర్ కాగా.. 346 మంది నక్సలైట్లు అరెస్టయినట్లు తెలిపారు.

## కూలిపోయిన ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన శివాజీ భారీ విగ్రహం..!

న్యూఢిల్లీ, ఆగష్టు 26: మహారాష్ట్ర సింధుదుర్గ్ జిల్లాలో ఏర్పాటు చేసిన శివాజీ భారీ విగ్రహం కూలిపోయింది. ఈ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గతేడాది డిసెంబర్‌లో 35 అడుగులు ఉన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. మల్వాన్‌లోని రాజ్‌కోట్ వద్ద ఏర్పాటు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కూలిపోయిందని ఓ అధికారి పేర్కొన్నారు. విగ్రహం కుప్పకూలడానికి కారణాలు తెలియదని చెప్పారు. కారణాలను నిపుణులు నిర్ధారిస్తారని పేర్కొన్నారు. అయితే, గత రెండుమూడు రోజులుగా భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్నాయని పేర్కొన్నారు. విగ్రహం కూలిన అనంతరం సంఘటనా స్థలానికి పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నామని, నష్టాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

నేవీ డే సందర్భంగా గతేడాది డిసెంబర్ 4న ప్రధాని నరేంద్ర మోదీ మరాఠా యోధుడు శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహం కూలిన ఘటనపై ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత లోపం కారణంగానే విగ్రహం కూలిపోయిందిన ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ వ్యవహారంపై ఎన్సీపీ (ఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి జయంతి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే విగ్రహం కూలిపోయిందని.. నాణ్యతపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఆరోపించారు. కేవలం కార్యక్రమం నిర్వహణపై మాత్రమే దృష్టి సారించిందని విమర్శించారు.

ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించిన మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త టెండర్లు మాత్రమే జారీ చేస్తుందని.. కమిషన్లు తీసుకొని తదనుగుణంగా కాంట్రాక్టులు ఇస్తుందని మండిపడ్డారు. శివసేన యూబీటీ ఎమ్మెల్యే వైభవ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పనుల్లో నాణ్యత లేదని విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం తప్పించుకోవచ్చని.. ఈ వ్యవహారంలో బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ మాట్లాడుతూ విగ్రహం కూలిన ఘటనకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని సింధుదుర్గ్ జిల్లా మంత్రి తెలిపారు.

## ఉక్రెయిన్‌పై వంద డ్రోన్‌లు, క్షిపణులతో రష్యా దాడి : జెలెన్‌స్కీ

న్యూఢిల్లీ, ఆగష్టు 26: ఉక్రెయిన్‌పై రష్యా వంద డ్రోన్‌లు, క్షిపణులతో దాడి చేసిందని ఆ దేశ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం తెలిపారు. టెలిగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో సందేశంలో ఆయన తెలిపారు. రష్యా జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇది ఒకటని పేర్కొన్నారు. రష్యా దాడి నేపథ్యంలో డ్రోన్‌లు, క్షిపణులను కూల్చివేయడానికి సహాయం చేయాలని యూరోపియన్ దేశాలను కోరారు. యూరోపియన్ దేశాలకు సమీపంలోని అనేక పశ్చిమ ప్రాంతాల్లో సహా వంద కంటే ఎక్కువ క్షిపణులు, డ్రోన్లతో రష్యా దాడికి పాల్పడిందని పేర్కొన్నారు.

తమ వైమానిక రక్షణతో కలిసి పనిచేస్తే ప్రాణాలను రక్షించడానికి తాము చాలానే చేయగలమని పేర్కొన్నారు. మధ్యప్రాశ్చ్యంలో తరహాలో ఐరోపాలోనూ కలిసి పని చేయాలని.. జీవితానికి ప్రతిచోటా అదే విలువ ఉంటుందన్నారు. అయితే, ఇరాన్‌ను అడ్డుకునేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా భూభాగంలో దాడులు చేసేందుకు కీవ్ ఉపయోగించాలనుకునే లాంగ్ రేంజ్ ఆయుధాల వినియోగంపై ఆంక్షలను ఉపసంహరించుకోవాలని ఉక్రెయిన్ మిత్రదేశాలకు విజ్ఞప్తి చేశారు.



# మహిళల భద్రత గాల్లో దీపమైందా?!

## (26 ఆగష్టు 'మహిళా సమానత్వ దినోత్సవం' సందర్భంగా)

సృష్టిలో ఆమె సగం. అతివయే సంతానలక్ష్మి. నవ్వులు పంచే త్యాగమయి తానే. ఆర్థికాభివృద్ధిలో ఐశ్వర్యలక్ష్మి. గృహ కోవెలలో కొలువైన దేవత. ఓపికకు ప్రతీక మహిళ. కుటుంబ సంక్షేమ నిధి. ఇంటి గడపకు ఆమె పసుపు పారాణి. అమ్మతనం ఆవిడ స్వంతం. ఇంటి గుమ్మానికి మామిడి తోరణాల పచ్చని పందిరే పడతి. మగాడి గుండె సవ్వడి, మానవత్వపు సవ్వడి. ఆహార అమృతానికి నెలవు. పురుష వృక్షానికి తల్లి వేరు గృహలక్ష్మి. ఎవ్వరికీ పట్టక పోయినా అందరి శ్రేయస్సు కోరే ఆదిశక్తి. పడతి పట్టుదలతోనే ప్రగతి పరుగులిడు. సహనశీల మహిళలు గృహసీమ సంతోష సిరులు. నేడు దేశమంతా ఆందోళనల బాట పట్టడానికి కారణమైన విధుల్లో ఉన్న కలకత్తా జూనియర్ వైద్యురాలు నిర్భయపై నీచులు చేసిన అమానవీయ అత్యాచార హత్య, మహారాష్ట్ర బద్లాపూర్ పాఠశాలలో చిన్నారిపై అటెండర్ పాశవిక లైంగిక దాడి ప్రస్తుత మహిళలు/బాలికల అభద్రతను తేటతెల్లం చేస్తున్నది.

మహిళా సమానత్వ దినోత్సవం–2024:

మహాశక్తి స్వరూపిణి అయిన మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ప్రగతిని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా 26 ఆగష్టు రోజున నిర్వహించుకునే 'మహిళా సమానత్వ దినోత్సవం'లో భాగంగా సాహస సఫల ధీరవనితలను సన్మానించుకోవలసిన సరైన వేడుక. అంతర్జాతీయంగా లింగ సమానత్వ సాధన, మహిళల హక్కుల పరిరక్షణ, మహిళల ఆత్మగౌరవ సాధన, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, స్వేచ్ఛ రెక్కలు తొడగడం, ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయడం, నిర్ణయాధికారాలు అప్పగించడం, భ్రూణ హత్యలను కట్టడి చేయడం, అత్యాచార హత్యలను నిలువరించడం, ప్రతిభావంతులైన మహిళలను గుర్తించి ప్రోత్సహించడం, మహిళా కేంద్రంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాల్సిన వేదికగా 26 ఆగష్టున మహిళా సమానత్వ దినోత్సవం నిలుస్తుంది. మహిళా సమానత్వ దినం వేదికగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడం, తగు పరిస్కార మార్గాలను చర్చించడంతో పాటు వివిధరంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళామణులను సత్కరించుకోవడం జరుగుతోంది.

ఆమె బతుకంతా బహు వెతలే:

ప్రపంచాన్ని సవాళు చేస్తూ నవ్య ప్రగతిరథం పరుగిడుతుంది. సవాళ్ళను ఎదుర్కొని నిలబడినపుడే సకారాత్మక మార్పులకు ఆస్కారం ఉంటుంది. అమ్మ, ఆలి, సోదరి, వదిన, బామ్మ లాంటి ఏ పాత్ర అయినా బేషరతుగా కుటుంబ సంక్షేమానికి అనుక్షణం శ్రమించే నిస్వార్థ జీవి స్త్రీమూర్తి మాత్రమే. అందరికీ అమ్మ కావాలి, ఆలి అనివార్యంగా ఉండాలి, కాని కూతురు వద్దంటోంది నేటి విచిత్ర ప్రపంచం. కూతురు ఓ భారం, కోడుకు ఓ వంశాంకుర దీపం అనే అనాగరిక సమాజంలో మనం ఉన్నాం. భ్రూణ హత్యలు, లైంగిక వేధింపులు, అత్యాచార హత్యలు, గృహ హింసలు, బాల్యవివాహాలు లాంటి పలు దురాచారాలను ఎదుర్కొంటున్న మహిళలు మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ప్రాంతం, దేశం, మతం, కులం, వర్గం, వర్ణం, జాతి, సంప్రదాయం, ఆర్థిక స్థితి, సంస్కృతులను బట్టి మహిళా వివక్ష తీవ్రత మారుతూ వస్తున్నది. విద్య లేక పోయినా సంస్కారిగా అబల చిన్నచూపును భరిస్తూ లింగ వివక్ష వలలో చిక్కుకుపోయిన శ్రమ జీవి ఆమె. లింగ వివక్ష రాజ్యమేలినంత కాలం మహిళా సమాజం సమస్యల నడుమ నలుగుట ఖాయంగా తోస్తున్నది. మహిళలు ప్రవేశించని రంగం లేదు, సృజించిని అంశం లేదు. అంతరిక్షంలో విహరించడం, సాగర సరిహద్దుల్లో గస్తీలు తిరగడం, అంతరిక్ష రహస్యాల శోధనలు చేయడం, యుద్ధ క్షేత్రంలో ధీర వనిత, యుద్ధ విమానాలకు దిశ నిర్దేశనం చేయడం, అంతర్జాలాన్ని అన్వేషించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడం ఎరిగిన తెలివిగల మేధావి మహిళ. కొడుకుతో సమానంగా కూతురిని పెంచడం, ఇరువురికీ ఉన్నత విద్యను అందించాల్సిన కనీస బాధ్యత తల్లితండ్రులు మీద ఉంది.

లింగ అసమానతల వలయంలో మహిళ విలవిల:

భారతదేశంలో అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, పోషకాహారలోపం, అసమానతలు లాంటి తీవ్ర సమస్యల నేపథ్యంలో మహిళలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇంట్లో మహిళలకు స్వేచ్ఛ, స్వతంత్రం ఉండదు. తల్లితండ్రులు నవజాత శిశు స్థాయి నుంచే అమ్మాయిల పెంపకంలో వివక్షను చూపుతూ, విద్యకు, స్వేచ్ఛకు దూరం చేయడం నమ్మలేని నిజం. బాల్యవివాహాల వలలో చిక్కి చిరు ప్రాయంలోనే అమ్మాయిల తల్లులు కావడం, అనారోగ్యాల పాలు కావడం సర్వసాధారణం అయ్యింది. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు తరుచుగా జరుగుతున్నాయి. ప్రేమ పేరుతో ఆసిడ్ దాడులు, గృహ హింస, ఆర్థిక అసమానత, వరకట్న వేదింపులు/చావులు, గర్భంలో ఆడ పిల్ల ఉందని అని తెలిసి అబార్షన్‌లు (భ్రూణ హత్యలు), బలవంతపు వ్యభిచార వృత్తి లాంటి పలు సమస్యలను భారతీయ మహిళా సమాజం ఎదుర్కొంటున్నది. సమాజంలో సగమైన మహిళలు పార్లమెంట్‌లో 14.5 శాతం మాత్రమే ఉన్నారు. ప్రపంచదేశాల లింగ సమానత్వ సూచిక–2022 జాబితాలో ఉన్న 146 దేశాల్లో ఇండియా 135వ స్థానంలో ఉన్నది. మహిళల్లో సెకండరీ విద్య పూర్తి చేసిన మహిళలు 39 శాతం (పురుషులు 63.5 శాతం) ఉన్నారు. శ్రామిక లోకంలో 27.2 శాతం మహిళలు (78.8 శాతం పురుషులు) నమోదు అయినారు.

భారత సమాజంలో అష్టలక్ష్ములను దేవతలుగా కొలిచిన సనాతన సంస్కృతి మనది. చదువుల తల్లి సరస్వతి, సంపద ప్రదాత లక్ష్మి, ధైర్యానికి ప్రతీక దుర్గలను మహాశక్తి రూపాలుగా పూజించడం మన నరనరాల్లో జీర్ణించుకు పోవాలి. మహిళా మహాశక్తులను కొలుచుకోవడం ఒక వైపు, స్త్రీలను అశ్లీల వస్తువుగా చూసే మృగాళ్ళు మరో వైపు సమాజంలో తిష్ట వేసి ఉన్నారు. మహిళలో దేవతను దర్శించి, లింగ సమానత్వాన్ని స్వచ్ఛంధంగా సాధించే ప్రయత్నంలో మనందరం భాగస్వాములు అవుదాం, ఆమెకు అమితానందాలను అందిద్దాం. – డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

# భూషణ శతకము పుస్తకావిష్కరణ



హైదరాబాద్, ఆగష్టు 26: జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున గుగ్గిళ్ళ నాగభూషణాచారి రచించిన "భూషణ శతకము" పుస్తకావిష్కరణ జరిగినది. నేటి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి పలు విషయాలను ప్రస్తావిస్తూ నాగభూషణాచారి ఇందులో రాసిన పద్యాలు సమాజ హితంను కాంక్షించే విధంగా ఉన్నాయని, ఇలాంటి పద్యాలు రావడం చాలా అరుదని, ఇవి భావితరాలకు ఎంతో ఉపయుక్తమని ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, రచయిత, సాహిత్య రత్న జక్కని గంగాధర్ ముంబై గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో వెదిర గ్రామానికి చెందిన పద్య పండితులు తిప్పారపు లక్ష్మీనర్సయా చార్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అక్కపెల్లి నరసింహాచారి, పూట్కూరి రాజశేఖర్ రెడ్డి, పూట్కూరి మల్లారెడ్డి, అక్కపెల్లి రాజేశం, విశ్రాంత ఉపాధ్యాయులు వడ్లకొండ బుచ్చిరాములు, జగిత్యాల జిల్లా స.హ.చట్టము అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్స్

అమరావతి, ఆగష్టు 26 :ఏపీలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఈరోజు (ఆదివారం) ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న కొత్త ఐఏఎస్ లకు పోస్టింగ్ ఇస్తూ 8 జిల్లాలకు సబ్ కలెక్టర్లను ప్రభుత్వం నియమించి ఒది.మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్, పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపత సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెకర్‌గా సంజన సింహ నియామకమయ్యారు. బదిలీ అయిన కొత్త సబ్ కలెక్టర్లకు వచ్చే నెల 9లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

# జీవ సాంకేతిక ఆధారిత తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు బయో ఇ3 విధానానికి మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 26:అధిక నైపుణ్యంతో కూడిన జీవ సాంకేతిక ఆధారిత తయరీ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా, బయో టెక్నాలజీ విభాగం ప్రతిపాదించిన 'బయో ఇ3' (ఆర్థికవ్యవస్థ, పర్యావరణం, ఉద్యోగ కల్పన) విధానానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈ రోజు తన ఆమోదాన్ని తెలిపింది.

'బయోఇ3' విధానం ప్రధానాంశాల్లో– నూతన ఆవిష్కరణల అండతో పరిశోధనకీ, అభివృద్ధికీ (ఆర్ ఎండ్ డి) సమర్థనను ఇవ్వడం, ప్రాతిపదిక పూర్వక రంగాలలో నవ పారిశ్రావికత్వం వంటివి భాగంగా ఉంటాయి. జీవ సాంకేతిక ఆధారిత తయరీ (బయో మ్యాన్యుఫాక్చరింగ్), బయో–ఎఐ హబ్స్ తో పాటు బయోఫౌండ్రీలను ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక విజ్ఞానాభివృద్ధినీ, వాణిజ్యాన్నీ వేగవంతం చేయనుంది. 'హరితవృద్ధి' కి దోహదపడే పునరుద్ధారక అవకాశాలున్న బయో ఎకానమీ మోడల్స్ కు ప్రాధాన్యాన్ని ఇవ్వడంతో పాటే భారతదేశంలో నైపుణ్యయుక్త కార్మికుల సంఖ్య విస్తరించడానికి, ఉద్యోగ కల్పనను పెంచడానికి మార్గాన్ని ఈ విధానం సుగమం చేస్తుంది.

ఈ విధానం కర్బన ఉద్గారాలలో 'శుద్ధ శూన్య' స్థాయి ఆర్థిక వ్యవస్థను ఆవిష్కరించడం, 'లైఫ్ స్టైయిల్ ఫర్ ఎన్విరాన్ మెంట్' (ఒతిఈఇ) ల వంటి ప్రభుత్వ కార్యక్రమాలను మరింత బలపరుస్తుంది. అంతేకాక, 'సర్క్యులర్ బయో ఎకానమీ'ని ప్రోత్సహించడం ద్వారా 'హరిత వృద్ధి' మార్గంలో భారతదేశం ముమ్ముందుకు సాగిపోయేందుకు తోడ్పడుతుంది. 'బయో ఇ3' విధానం ప్రపంచ సవాళ్లకు ప్రతిస్పందన పూర్వకమైనటువంటి, కొత్త మార్పులను ఆహ్వానిం చేటటువంటి, మరింత రక్షణతో కూడినటువంటి భవిష్యత్తును అందిస్తుంది. అలాగే, అభివృద్ధి చెందిన భారతదేశానికి ('వికసిత్ భారత్') తగిన బయో–విజన్ కూ బాటలు వేస్తుంది.

జీవాధారిత పారిశ్రామికీకరణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం. వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను తగ్గించడం, ఆహార భద్రతకు పాటుపడడం, మానవ ఆరోగ్య సంరక్షణల వంటి సంకటమయ సామాజిక సమస్యలలో కొన్నింటిని పరిష్కరించడానికి ఇది దోహదం చేస్తుంది. బయో–బేస్డ్ ఉత్పాదనలను తయారు చేయడానికి ఇతరులతో పోలిస్తే మనలను ముందు వరుసలో నిలిపే అత్యంత అధునాతనమైన నవకల్పనలను త్వరితంగా ఆవిష్కరించడంతో పాటు ప్రతికూలస్థితుల నుంచి పాఠాలను నేర్చుకొనే, సకారాత్మక దృక్పథాన్ని కలిగిఉండే బయో మాన్యుఫాక్చరింగ్ వాతావరణాన్ని మన దేశంలో సృష్టించడం చాలా ప్రధానం.

అధిక ప్రభావవంతమైన బయో మ్యాన్యుఫాక్చరింగ్ అంటే అది మందులు మొదలుకొని వస్తువుల వరకు ఉత్పత్తులను తయారు చేయడం, వ్యవసాయ రంగంలోను, ఆహార రంగంలోను సవాళ్లను పరిష్కరించడం, పురోగామి బయోటెక్నలాజికల్ ప్రక్రియలను ఏకీకరించడం ద్వారా బయో బేస్డ్ ఉత్పాదనల తయారీని ప్రోత్సహించే సామర్థ్యాన్ని కలిగి ఉండడం. జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా, బయో ఇ3 విధానం స్థూలంగా వ్యూహాత్మక/ప్రాతిపదికా పూర్వక రంగాలపై శ్రద్ధ వహిస్తుంది. ఆయా రంగాలలో అధిక విలువను కలిగి ఉండే బయో –బేస్డ్ కెమికల్స్, బయో పాలిమర్స్, ఎంజైమ్స్, స్మార్ట్ ప్రొటీన్స్, ఫంక్షనల్ ఫూడ్స్, ప్రిసిషన్ బయో థెరప్యూటిక్స్, అన్ని రకాల వాతావరణ మార్పులకు తట్టుకొని నిలిచే వ్యవసాయం, కర్బన స్థాయిని తగ్గించడంతో పాటు దాని ఉపయోగం; సముద్ర సంబంధి పరిశోధన, అంతరిక్ష పరిశోధన రంగాలు ఉన్నాయి.

## పర్భాని జిల్లాలోని సుమారు 2 లక్షల మంది రైతులకు ప్రయోజనం

న్యూఢిల్లీ, ఆగష్టు 26:కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ 21 ఆగష్టు 2024 న మహారాష్ట్రలోని నాందేడ్ పర్యటనలో భాగంగా రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా పర్భానీ జిల్లా రైతులు తమ సోయాబీన్ పంటకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బీమా బకాయిల సమస్యను కేంద్ర మంత్రికి వివరించా రు. వారి సమస్యను విన్న మంత్రి తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ మేరకు వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ 22 ఆగష్టు 2024 న జాతీయ సాంకేతిక సలహా కమిటీ సమావేశం నిర్వహించింది. పంట కోత ప్రయోగాలపై బీమా సంస్థ చేసిన అభ్యంతరాలను ఈ సమావేశంలో జాతీయ సాంకేతిక సలహా కమిటీ తోసిపుచ్చడంతో పాటు పెండింగ్ బకాయిలను చెల్లించాలని బీమా సంస్థను ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల పర్భాని జిల్లాలోని సుమారు రెండు లక్షల మంది రైతులకు రూ.200 నుంచి రూ.225 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించాల్సి ఉంది.

దీనికి సంబంధించి వారం రోజుల్లోగా క్లెయిమ్ బకాయిలను చెల్లించాలని సెంట్రల్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 24 ఆగష్టు 2024 సంబంధిత బీమా సంస్థకు ఆదేశాలు జారీ చేసింది.

# యాంటీ నార్కోటెక్ పంజా.. భారీగా గంజాయి, సొత్తు స్వాధీనం..

## –11 మంది నిందితుల అరెస్టు.. ఫలిస్తున్న వంద రోజులు యాక్షన్ ప్లాన్..

అమరావతి, ఆగష్టు 26 : రాష్ట్రాన్ని మాదక ద్రవ్యరహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో పటిష్టమైన కార్యాచరణతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న



జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షణలోని యాంటీ నార్కోటెక్ సెల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా విక్రయం కొనుగోలు సరఫరా వంటి అంశాల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్టు చేస్తున్నారు.

ప్రత్యేక బృందాలుగా విడిపోతున్న యాంటీనార్కోటిక్ సెల్ గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్న 11మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి సుమారు 24 కేజీల గంజాయిని దొంగిలించబడిన రూ.3 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

# క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌లు ఎంఎస్ఎంఈలను దేశం వెలుపల నుండి న్యాయ విరుద్ధమైన పోటీ నుండి రక్షిస్తాయి: శ్రీ గోయల్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:"ఎంఎస్ఎంఈని కేవలం ఒక చిన్న సంస్థగా చూడకూడదు, వాటి పట్ల ఆలోచన చులకనగా లేదా ప్రతికూలంగా ఉండకూడదు, ఎందుకంటే ఎంఎస్ఎంఈలు ఒక శక్తిమంతమైనవి, అవి విజయవంతమయ్యాయి, అవి దేశానికి బలం.. లక్షలాది మంది ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ, అవి దేశ నిర్మాణానికి దోహదపడుతున్నాయి" అని ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన 10వ భారత అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ స్టార్టప్ ఎక్స్‌పో, సమ్మిట్ 2024లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు.

వినూత్న ఆలోచనలు, పనులు చేయడానికి కొత్త మార్గాలు ఎంచుకోవడం అన్నది ఎంఎస్ఎంఈల వ్యవస్థాపకుల లక్షణమని శ్రీ గోయల్ అన్నారు. పెద్ద పరిశ్రమలు, సంస్థల చుట్టూ ఉన్న మొత్తం వాతావరణం వేలాది ఎంఎస్ఎంలతో ముడిపడి ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈలు లేకపోతే చుట్టూ ఉన్న వ్యవస్థ విజయవంతం కాలేదని తెలిపారు. ఎంఎస్ఎంఈలు పెద్ద పరిశ్రమలకు సరఫరాదారులు, కస్టమర్లుగా పనిచేస్తాయని అన్నారు.

ఎంఎస్ఎంఈలు దేశ పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, భారతదేశ ఎగుమతుల్లో పెద్ద వాటాను కలిగి ఉన్నాయని శ్రీ గోయల్ సూచించారు. ఈ రంగం వృద్ధి దేశానికి కీలకమని, ప్రభుత్వానికి దృష్టి పెట్టాల్సిన ముఖ్య రంగమని ఆయన అన్నారు. దేశ నిర్మాణానికి 140 కోట్ల మంది దేశప్రజలు కలిసికట్టుగా పని చేస్తే, 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, అందరికీ శ్రేయస్సును అందించగలమని వాణిజ్య మంత్రి అన్నారు.

క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్స్ (క్యూసిఓ) ద్వారా ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగానికి మద్దతు ఇస్తోందని శ్రీ గోయల్ ప్రముఖంగా ప్రస్తావించారు. "ఎంఎస్ఎంఈలకు అవసరాలను తీర్చడానికి మేము సమయం ఇస్తున్నాం," అంటూ రెండు కారణాల వల్ల ఎంఎస్ఎంఈలు ప్రయోజనం పొందుతాయని ఆయన అన్నారు. క్యూసిఓలు దేశం వెలుపల నుండి వింత ధరలకు దిగుమతి అయ్యే నాసిరకం వస్తువులను నిలిపివేస్తాయి. తద్వారా ఎంఎస్ఎంఈ రంగాన్ని న్యాయ విరుద్ధమైన పోటీ నుండి రక్షించినట్లు అవుతుంది.

## జాతీయ బొగ్గు గనుల భద్రతా నివేదిక పోర్టల్ మెరుగైన భద్రత దిశగా ముందడుగు

న్యూఢిల్లీ, ఆగష్టు 26:బొగ్గు కంపెనీల భద్రతా పరిస్థితిని అంచనా వేయడానికి, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా శుక్రవారం జాతీయ బొగ్గు గనుల భద్రతా నివేదిక పోర్టల్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.

కోల్ ఇండియా లిమిటెడ్(సీఐఎల్) ఛైర్మన్, దాని అనుబంధ సంస్థల సీఎండీలు, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని బొగ్గు గనుల్లో 100% భద్రతా ఆడిట్‌లు నిర్వహించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "సున్నా ప్రమాదాలు, విఫలం కానీ భద్రత" సాధించాలన్న మంత్రిత్వ శాఖ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. సీఐఎల్ ఛైర్మన్ పోర్టల్‌ను ప్రదర్శించారు. బొగ్గు గనులలో భద్రతా మెరుగుపరిచేందుకు అధికారులు విలువైన సూచనలు చేశారు.

పోర్టల్ ప్రదర్శనలో రెండు కీలక మాడ్యూళ్లు ఉన్నాయి. అవి ప్రమాద, భద్రతా ఆడిట్ మాడ్యూళ్లు. బొగ్గు గనులలో నిర్వహణ, వృత్తిపరమైన ప్రమాదాల దృష్ట్యా వాటిలో సురక్షితంగా పనిచేయడానికి కఠినమైన భద్రతా ప్రోటోకాల్స్ అవసరం. బొగ్గు కంపెనీలు తమ దార్శనికత, లక్ష్యానికి అనుగుణంగా సమగ్ర భద్రతా విధానాన్ని అమలు చేయడానికి అంకితమయ్యాయి.

భద్రతా నిర్వహణలో జాతీయ బొగ్గు గనుల భద్రతా నివేదిక పోర్టల్ అనేది గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడం, సత్వర ప్రతిస్పందన, సమగ్ర విశ్లేషణ, 24 గంటల రిపోర్టింగ్‌కు ప్రమాద మాడ్యూల్ వీలు కల్పిస్తుంది. భద్రతా ఆడిట్ మాడ్యూల్.. ఆడిటింగ్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది బొగ్గు గనుల రంగం అంతటా భద్రతా పద్ధతులు, విధివిధానాలను బలోపేతం చేస్తుంది. ఈ అధునాతన మాడ్యూల్స్ వల్ల క్లిష్టమైన భద్రతా సవాళ్లను పరిష్కరించవచ్చు. అంతేకాకుండా భద్రతా నిర్వహణకు కొత్త మైలురాళ్లు నిర్దేశించుకోవచ్చు.

బొగ్గు మంత్రిత్వ శాఖ, బొగ్గు–పీఎస్‌యూలు ఆ శాఖ మంత్రివర్యుల నాయకత్వంలో సంభవించే ఆస్కారం ఉన్న ప్రమాదాలను గుర్తించి, వాటిని తగ్గించేందుకు వీలుగా ప్రమాద మదింపు విధానాలను అనుసరించటం ద్వారా "గనుల భద్రతా సంస్కృతిని" పెంపొందించడానికి కట్టుబడి ఉన్నాయి. సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానం, విధానాలను ఉపయోగించడం ద్వారా, బొగ్గు మంత్రిత్వ శాఖ భద్రత, ఉత్పాదకత సంస్కృతిని ప్రోత్సహించడం.. బొగ్గు గనుల రంగంలోని ఉద్యోగులందరి శ్రేయస్సును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# నా ఫిట్నెస్.. నా ఆరోగ్యం కోసం.. క్రీడాకారులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ..




హైదరాబాద్, ఆగష్టు 26: ఈనెల 29వ తేదీన నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞను క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, డీఎస్డీవో ఎస్ఏ అజీజ్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు కలిసి చేయించడం జరిగింది.

చురుకైన, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడానికి నా ఫిట్నెస్, ఆరోగ్యం కోసం ప్రతిరోజూ 30నిమిషాలు కేటాయిస్తాను..

తన కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారిని ఫిట్ గా, ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను.. అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లా కోచ్ లు పి.రవికుమార్, ఫుట్ బాల్ కోచ్ జగదీష్, కబడ్డీ కోచ్ ఇసాక్, బాక్సింగ్ కోచ్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంతోష్, బాస్కెట్ బాల్ కోచ్ భాస్కర్, వాలీబాల్ కోచ్ రామాంజనేయులు, యోగా కోచ్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# దంపతులకు విద్యుత్ షాక్.. భార్య మృతి..

ఖమ్మం, ఆగష్టు 26 : కిరాణ సామానులు సదురుతుండగా భర్తకు విద్యుత్ షాక్ కొట్టడంతో భర్తను కాపాడే తరుణంలో భార్యకు కరెంటు షాక్ తగిలి మృతిచెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. పినపాక మండలంలోని పాండురంగాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన కోమరం సర్వేష్, సమ్మక్క (26) భార్యభర్తలు కిరాణ షాపును నడుపుకుంటూ జీవినం సాగిస్తున్నారు. సోమవారం షాప్ లో సామానులు సర్దుతుండగా, సర్వేష్ కు కరెంట్ షాక్ తగిలింది. ఈ క్రమంలో భర్త అరవడంతో భార్య సమ్మక్క, భర్తను కాపాడే క్రమంలో మృతురాలికి కూడా కరెంట్ షాక్ కు గురైంది.

స్థానికులు గమనించి వైద్యం కోసం మణుగూరు ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించారు. అప్పటికే సమ్మక్క చనిపోయిందని వైద్యులు తెలిపారు. సర్వేష్ కు వైద్యులు చికిత్సను అందిస్తున్నారు.


సాహిత్యం శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ సంగీతం

ఆహ్వానం

ప్రముఖ రచయిత
శ్రీ బండారుపల్లి రామచంద్రరావు గారు
రచించిన
ఆత్మీయ రూప, ఆనంద ప్రద
శ్రీ శ్రీనివాస శరణు మంజరి
మరియు
ఆప్తరూప, అభయ వరద
ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర శరణుమంజరి
గ్రంథాల ఆవిష్కరణోత్సవం

తేది : 08-09-2024 ఆదివారం ఉ॥ 10-30 గం॥లకు
వేదిక : డా॥ కె.వి.రమణాచారి గారి క్యాంప్ కార్యాలయం, హఫీజ్ మంజిల్, మహావీర్ హస్పటల్ ఎదురుగా, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్.

ముఖ్య అతిథి, ఆవిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్. (రి.) తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు
సభాధ్యక్షులు : డా॥ పి. లలితవాణి గారు, ప్రముఖ విద్యావేత్త
విశిష్ట అతిథి : శ్రీ బైస దేవదాస్ గారు, "నేటి నిజం", పత్రిక సంపాదకులు
గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి గారు, అధ్యక్షులు, జి.వి.ఆర్. ఆరాధన కల్చరల్ ఫౌండేషన్, హైదరాబాదు

రఘుశ్రీ
వ్యవస్థాపక కార్యదర్శి,
శ్రీ మానస ఆర్ట్స్ థియేటర్స్, హైదరాబాదు
చరవాణి : 9247108893

# ఆరు దశాబ్దాల అంతరిక్ష విజయాలు, రాబోయే పదేళ్లలో అయిదు రెట్ల వృద్ధి: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయాత్మక నాయకత్వం కారణంగా జమ్మూకాశ్మీర్ లో శాంతి భద్రతల పునరుద్ధరణ జరిగిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు. ఈ విజయంతో ప్రతిపక్షాలకు చెందిన నాయకులు అక్కడ స్వేచ్ఛగా తిరుగుతూ నూతన పరిస్థితులను ఆస్వాదిస్తున్నారని అన్నారు. ఈ మధ్యనే లాల్ చౌక్ లోని అహ్దూస్ రెస్టారెంట్ ను విపక్ష నేతలు సందర్శించడమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు.

"ఈ ప్రాంతంలో పునరుద్ధరించిన శాంతియుత వాతావరణానికీ, సాధారణ స్థితికీ ఇది నిదర్శనం" అని భారత్ 24 న్యూస్ సంస్థ విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

"గత ఏడు దశాబ్దాలుగా పౌరసత్వ హక్కులను కోల్పోయిన జమ్మూకాశ్మీర్‌లోని ప్రజలందరికీ చరిత్రాత్మక నిర్ణయమైన ఆర్టికల్ 370 రద్దుతో పౌరహక్కులు వచ్చాయని అని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), భూభౌతిక శాస్త్రాలు (స్వతంత్ర) సహాయ మంత్రి, ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి, అణుఇంధన శాఖ సహాయ మంత్రి, అంతరిక్ష శాఖ సహాయమంత్రి, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

జమ్మూకాశ్మీర్‌ని ఆర్టికల్ 370 మద్దతుదార్లు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ నిబంధనలను ఉపయోగించుకున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. పూర్వపు జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని పాలక వ్యవస్థ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్టికల్ 370కి మద్దతుగా ఉందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. దానివల్ల వారు కేవలం 10% లేదా అంతకంటే తక్కువ ఓటింగ్‌తో ఎన్నికై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగేవారని, తద్వారా తరతరాలుగా వారి రాజవంశ పాలనను కొనసాగించగలిగారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

"మనం 5వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా కొన్ని ముఖ్యమైన పరిణామాలు చాలా గుర్తించదగినవి ఉన్నాయి. గత 5 సంవత్సరాలలో ప్రజాస్వామ్యం, పాలన, అభివృద్ధి, భద్రత అనే నాలుగు స్థాయిల్లో విస్తృతంగా పరివర్తన జరిగింది" అని కేంద్ర మంత్రి అన్నారు.

పంచాయతీ చట్టంలోని 73వ, 74వ సవరణలను కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అయితే జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని వారి సంకీర్ణ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. 2019కి ముందు కేంద్ర నిధులు అందుబాటులో లేకపోవడంతో జమ్మూకాశ్మీర్ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరగలేదని ఆయన అన్నారు.

జమ్మూకాశ్మీర్‌కు శాంతినీ, అభివృద్ధినీ తీసుకువచ్చిన ఘనత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి దక్కుతుందని, ఆయన ఈ ప్రాంత ప్రజలకు విశ్వాసం కలిగించారని, దేశాభివృద్ధిలో జమ్మూకాశ్మీర్ కీలక పాత్ర పోషిస్తుందని, కిరీట రత్నంగా వెలుగొందుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

భారతదేశ మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం గురించి మాట్లాడుతూ 55 సంవత్సరాల క్రితం 1969లో భారతదేశ అంతరిక్ష ప్రయాణం మొదలైందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అప్పటికే అమెరికా వ్యోమగామి శ్రీ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలు పెట్టారని గుర్తు చేశారు. భారతదేశ శాస్త్రవేత్తల అచంచలమైన అంకితభావాన్ని ప్రశంసించిన ఆయన వారి ప్రతిభ కారణంగా చంద్రుని దక్షిణ ధృవంపై కాలు పెట్టిన మొదటి దేశంగా భారతదేశం నిలిచిందని అన్నారు.

2014నుంచి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అందించిన విధానపరమైన మద్దతు, నాయకత్వం దేశంలో శాస్త్రీయ కార్యక్రమాలు పుంజుకోవడానికి దోహద పడ్డాయని కేంద్ర అంతరిక్ష శాస్త్ర సహాయ మంత్రి అయిన డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. తద్వారా భారతదేశ శాస్త్రవేత్తల సామర్థ్యం వెలుగులోకి వచ్చిందని అన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించడంతో అంతరిక్ష రంగ అంకుర సంస్థల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రస్తుతం ఆ సంఖ్య 300 కు చేరుకుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. రాబోయే దశాబ్దంలో భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 8 బిలియన్ డాలర్లనుంచి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి చేసిన అంచనాను ఆయన ప్రస్తావించారు.

భారతదేశ శాస్త్రవేత్తలు తమ వ్యవస్థాపక పితామహుడు విక్రమ్ సారాభాయి కలలను సాకారం చేసేందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కృషి చేశారని అన్నారు. భారతదేశ అంతరిక్ష రంగాన్ని అందరికీ అందుబాటులోకి తేవడం ద్వారా, సరైన వాతావరణాన్ని కల్పించడ ంద్వారా భారతదేశంలోని అపారమైన శక్తి సామర్థ్యాలు, ప్రతిభ ప్రపంచానికి తెలిసేలా నిరూపితమయ్యాయని అని కేంద్ర మంత్రి అన్నారు.

# ఐక్యంగా ఉన్న జాతే సాధికారతను సాధిస్తుంది

## –విభజించబడితే కోసేస్తారు.. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్

ఆగ్రా ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ).: బంగ్లాదేశ్ లో తాజాగా హింసాత్మక ఘటనలు చెలరేగడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. " జాతిని మించినది ఏది లేదు. ఐక్యంగా ఉన్న జాతే సాధికారతను సాధిస్తుంది. విభజించబడితే కోసేస్తారు. బంగ్లాదేశ్ లో ఏమి జరుగుతోందో మీరు చూస్తున్నారు.

అలాంటి తప్పు ఇక్కడ జరగకుండా చూడాలి? బటేంగే తో కటేంగే, ఏక్ రహేంగే తో నేక్ రహేంగే' అన్నారు. ఆగ్రాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు. బంగ్లాదేశ్ లో హింసాత్మక ఘటనలపై యూపి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆగస్టు 5న షేక్ హసీనా దేశం వదిలి పారిపోయాక అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడిందన్నారు.బంగ్లాదేశ్ లో నేడు హిందూ జనాభా కేవలం 8 శాతమే. దాంతో హిందువుల మీద దాడులు, హిందువుల మందిరాల కూల్చివేతలు, ఆస్తుల విధ్వంసాలు కొనసాగుతున్నాయన్నారు. షేక్ హసీనా దేశం వదిలిపెట్టాక ఇప్పటి వరకు బంగ్లాదేశ్ లో 200 దాడులు జరిగాయన్నారు

# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం .. చంద్రబాబుకు సినీ పెద్దల ఆహ్వానం

## –సెప్టెంబర్ ఒకటో తేదిన గ్రాండ్ గా వేడుక
## –సానుకూలంగా స్పందించిన చంద్రబాబు



అమరావతి, ఆగష్టు 26 :నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని సినీ ఇండస్ట్రీ తరఫున ఆహ్వానించారు.

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ , తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ , నిర్మాత కె. ఎల్. నారాయణ , నిర్మాత జెమినీ కిరణ్ , నిర్మాత , డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరావు తదితరులు హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబుని నేడు కలిశారు.. ఈ వేడుకకు రావాల్సిందిగా సిఎంకు ఆహ్వానపత్రం అందజేశారు.. దీనికి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.. అలాగే ఇండస్ట్రీ సమస్యలను, విశేషాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు సీఎం ..

# ఛత్తీస్‌గఢ్, పొరుగు రాష్ట్రాలతో వామపక్ష తీవ్రవాదంపై సమీక్ష, అంతర్ రాష్ట్ర సమన్వయ సమావేశం నిర్వహించిన కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార శాఖా మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 26:ఛత్తీస్‌గఢ్, పొరుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, పోలీసు డైరెక్టర్ జనరల్లతో ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో వామపక్ష తీవ్రవాదంపై నేడు నిర్వహించిన సమీక్ష, అంతర్ రాష్ట్ర సమన్వయ సమావేశానికి కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షత వహించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి శ్రీ విజయ్ శర్మ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్, కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) డైరెక్టర్లు, అలాగే సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బి, ఐటీబీపీల డైరెక్టర్ జనరళ్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనే వ్యూహం, అంతర్–రాష్ట్ర సమన్వయం, భద్రతా బలగాల సామర్థ్యాన్ని పెంపొందించడం, వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యు) కేసులను త్వరితగతిన దర్యాప్తు చేయడం, విచారించడం అలాగే ఎల్‌డబ్ల్యుఈ ప్రభావిత ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి పలు ప్రాధాన్య అంశాలను ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, వామపక్ష తీవ్రవాద వ్యతిరేక ప్రచారం ఇప్పుడు నిర్ణయాత్మక దశలో ఉందని, 2026 మార్చిలోపు దేశం నుండి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నక్సలిజం వ్యతిరేక పోరాటంలో ఇప్పుడు మనం ప్రారంభంలో కంటే రెట్టింపు వేగంతో, తీవ్రతతో పని చేయాల్సి ఉందని, అప్పుడే ఈ సమస్యను మన దేశం నుండి పూర్తిగా నిర్మూలించగలమని అన్నారు.

అభివృద్ధి, విచారణ అలాగే కార్యాచరణ అనే మూడంచెల వ్యూహంతో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విజయవంతమైన పోరాటం చేస్తోందన్నారు. ఫలితంగా ఈ సమస్య ఇప్పుడు చాలా వరకు పరిష్కరించబడిందని కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార మంత్రి తెలిపారు. ఇప్పుడు ఈ సమస్య ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైందన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల గత 7 నెలల్లో మరింత మెరుగైన కృషి జరిగిందని శ్రీ షా కితాబిచ్చారు. ఈ 7 నెలల కాలంలో అనేకమంది తీవ్రవాదులను మట్టుబెట్టామని, అలాగే పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారనీ, కొంతమంది పట్టుబడ్డారని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఆపరేషన్ చాలా బాగా కొనసాగిస్తున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అభినందించారు.

ఎల్‌డబ్ల్యుఈ వ్యతిరేక ప్రచారానికి మరింత ఊతం ఇవ్వడానికి, పోలీసు డైరెక్టర్ జనరల్స్ అందరూ తమ తమ రాష్ట్రాల్లో నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమైన బృందాలతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని శ్రీ అమిత్ షా సూచించారు. దీంతో పాటు ప్రతి పదిహేను రోజులకోసారి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. నక్సల్స్ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తే తప్ప ఆశించిన ఫలితాలు సాధించలేమని శ్రీ షా తెలిపారు.

నక్సలిజంపై పోరు కేవలం భావజాల పోరాటమే కాదని, అభివృద్ధి లేమి కారణంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం చేసే పోరు కూడా అవుతుందని అని కేంద్ర హోంమంత్రి తెలిపారు. వామపక్ష తీవ్రవాదాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు ఆదివాసీ సోదర సోదరీమణులను అలాగే మొత్తం సమాజాన్ని మానసికంగా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.

ప్రతి రాష్ట్రంలోనూ అనుభవజ్ఞులైన అలాగే తగిన నైపుణ్యాలు గల బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ (జెటిఎఫ్) అందుబాటులో ఉంచాలని శ్రీ అమిత్ షా సూచించారు. ఈ ఆపరేషన్ కోసం నిర్దిష్ట నైపుణ్యాలు అవసరమని, దానికి తగినట్లుగా, ఆయా ప్రాంతాలపై మంచి అవగాహన ఉన్న అధికారులను మాత్రమే ఇందులో నియమించాలన్నారు. పోలీసు డైరెక్టర్ జనరల్స్ స్వయంగా సమీక్షించి అందుకు అనుగుణంగా జాయింట్ టాస్క్ ఫోర్స్ లో అవసరమైన మార్పులు చేయాలని ఆయన ఆదేశించారు.

ఎన్ఐఏ తరహాలో దర్యాప్తు, విచారణల కోసం రాష్ట్రాలు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ)ని సిద్ధం చేసి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార మంత్రి అన్నారు. తిరుగులేని స్థితికి చేరుకున్న తీవ్రవాదులను శిక్షిస్తే తప్ప ఈ సమస్యను నియంత్రించలేమన్నారు. లొంగుబాటు విధానం అనువైనదిగా ఉండాలని, అయితే అది దుర్వినియోగం కాకుండా చూడాలని శ్రీ షా సూచించారు.

నక్సలిజానికి సంబంధించిన అంతర్ రాష్ట్ర కేసుల దర్యాప్తును రాష్ట్రాలు ఎన్ఐఏకి అప్పగించాలని శ్రీ అమిత్ షా సూచించారు. వామపక్ష తీవ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఆయుధాల సరఫరా, వాటి తయారీని ఖచ్చితంగా నిరోధించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఏపిఏ) కేసుల్లో విచారణ మెరుగ్గా జరిగేలా సన్నద్ధం చేయడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపి) ద్వారా సమన్వయం చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు. వామపక్ష తీవ్రవాద కేసుల్లో ప్రమేయం ఉన్న దర్యాప్తు, విచారణ బృందాలు ఎన్ఐఏ ద్వారా శిక్షణ పొందాలని శ్రీ షా సూచించారు.

ప్రభుత్వ పథకాల 100 శాతం ప్రయోజనాలు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు చేరేలా అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కేంద్ర హోంమంత్రి కోరారు. వామపక్ష తీవ్రవాదం కారణంగా నిరక్షరాస్యులైన ప్రజల విద్య కోసం రాష్ట్రాలు ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

వామపక్ష తీవ్రవాద సరఫరా వ్యవస్థ, దాని ఆర్థిక మూలాలపై సమగ్ర దాడి అవసరాన్ని శ్రీ అమిత్ షా నొక్కి చెప్పారు. 2026 మార్చి వరకు వేచి ఉండకుండా, వామపక్ష తీవ్రవాదంతో ప్రభావితమైన రాష్ట్రాలు వీలైనంత త్వరగా నక్సల్స్ సమస్య నిర్మూలనకు కృషి చేయాలన్నారు. డిసెంబర్ 2025 నాటికి, ఛత్తీస్‌గఢ్‌లోని పరిమిత ప్రాంతాలు మినహా మొత్తం దేశం వామపక్ష తీవ్రవాదం నుండి విముక్తి పొందుతుందని కేంద్ర హోం మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# "అమ్మ మాట" పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్ ఆగష్టు 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); విశ్వహిత ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు వైదేహి సేవా సమితి శాఖ అయిన వైదేహి (బాలికల) ఆశ్రమం సంయుక్తంగా పెంజర్ల లక్ష్మీ నరసమ్మ సంకలనం చేసిన సూక్తులతో కూడిన "అమ్మ మాట" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సైదాబాద్ ఆశ్రమ ఆవరణలో నిర్వహించాయి. లక్ష్మీ నరసమ్మ గారి భర్త స్వర్గీయ డాక్టర్ మాధవాచారి 7వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్ర మం జరిగింది. సభకు తెలంగాణ సాహిత్య అకాడమిసెక్రటరీ డాక్టర్ బాలాచారి నామోజు అధ్యక్షత వహించగా, అమ్మ మాట పుస్తకాన్నివి శ్వబ్రాహ్మణ ధర్మ పీఠం సభాపతి ఆచార్య త్రిమూర్తుల గౌరీ శంకర్ ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో రచయిత్రి లక్ష్మీనరసమ్మ తో పాటు, వైదేహి సేవా సమితి అధ్యక్షులు ప్రకాష్ రావు, వైదేహి ఆశ్రమం అధ్యక్షరాలు సీతాకుమారి పాల్గొన్నారు. ఈ పుస్తకంలోని ప్రతి మాట ఒక ఆణిముత్యంలాభవిష్యత్ తరాలను ప్రభావితం చేసి, ప్రస్తుత సమాజాన్ని మెరుగైన సమాజంగా తీర్చిదిద్దే అవకా శం ఉందని పలువు



రు వక్తలు రచయిత్రి కృషిని కొనియాడారు. అనంతరం లక్ష్మీనరసమ్మ కుమారులు సురేష్, రమేష్, గోపాల్, వినోద్ లు వారి తల్లి గారిని ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో భాగంగా విశ్వహిత ఫౌండేషన్ వారు ఒక సంవత్సరం పాటు సామాజిక సేవలు అందించిన అనంతరం తమ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, వైదేహి ఆశ్రమానికి 65,000/–రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. అనంతరం వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు, విశ్వకర్మ ఫౌండేషన్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చింతాడ నరేంద్ర కుమార్, విశ్వంలో వీలీనం సేవా ట్రస్ట్ సంస్థాపకులు పెంటా శ్రీనివాసాచారి, ఎన్. ఆర్.ఐ వరప్రసాద్ గురజాపు, శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య, వృద్ధుల సంక్షేమ సంఘ నాయకులు వెదురుపర్తి శ్రీ మంగేష్వెవా గౌరవ అధ్యక్షులు డాక్టర్ మారోజు సుదర్శన ఆచార్య లు లక్ష్మీ నరసమ్మగారిని ఘనంగా సత్కరించారు.

# వాషింగ్టన్ డిసిలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు శ్రీ జేక్ సల్లివాన్‌తో సమావేశమైన భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:భారత రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 2024, ఆగష్టు 23న వాషింగ్టన్ డీసీలోని శ్వేత సౌధంలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు శ్రీ జేక్ సల్లివాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, పలు కీలక భద్రతా సమస్యల గురించి చర్చించారు. అలాగే ప్రస్తుతం భారత్, అమెరికాల మధ్య కొనసాగుతున్న రక్షణ రంగ సహకార ప్రాజెక్టుల గురించి ఇరు దేశాల రక్షణ రంగాలు కలిసి పనిచేయగల అంశాలను గురించి కూడా వారు చర్చించారు.

వాషింగ్టన్ డీసీలో యూఎస్ –ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో యూఎస్ రక్షణ పారిశ్రామిక రంగ ప్రముఖులతో రక్షణ మంత్రి మాట్లాడారు. ఈ సమావేశానికి యూఎస్ రక్షణ, సాంకేతిక రంగ కంపెనీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యాయి.

యూఎస్ పెట్టుబడులు, సాంకేతిక సహకారాన్ని భారత్ స్వాగతిస్తున్నదని రక్షణ మంత్రి తెలిపారు. ఇందుకోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ధృడమైన ఎఫ్‌డిఐ అనుకూల, వ్యాపార అనుకూల పరిస్థితులతో పాటు అతిపెద్ద దేశీయ మార్కెట్‌తో భారత్ సిద్ధంగా ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. రక్షణ రంగాలలో సామర్థ్యం మెరుగుపరచగల, అభివృద్ధి చెందుతున్న సవాళ్లను పరిష్కరించగల సుస్థిరమైన సాంకేతిక, పారిశ్రామిక భాగస్వామ్యం కోసం అమెరికాతో కలిసి పనిచేయడానికి భారతదేశం ఎదురు చూస్తోందని ఆయన తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 33 జిల్లాల్లో జల కమిటీలుగా పని చేసే పీఏసీఎస్‌లను ప్రారంభించిన శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 26:రాష్ట్రంలో సహకార సంఘాల విస్తరణకు సంబంధించిన సమీక్షా సమావేశం కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షతన ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఈరోజు జరిగింది. ఈ సందర్భంగా ఆయా జిల్లాలలో జల కమిటీలుగా పని చేస్తున్న ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ (పీఏసీఎస్)లను కూడా శ్రీ అమిత్ షా ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి, కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి శ్రీ మురళీధర్ మోహోల్, ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ అరుణ్ సావో, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచారంలో భాగంగా, కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార శాఖ మంత్రి "పీపల్ ఫర్ పీపుల్" కార్యక్రమం కింద మొక్కలు నాటారు. అలాగే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి చెందిన అనేక అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.

సహకార సంఘాల సమీక్షా సమావేశంలో కేంద్ర సహకార మంత్రి ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కలలుగన్న "సహకార్ సే సమృద్ధి" సాకారం కోసం దేశంలోని ప్రతి పంచాయతీలో సహకార సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కొత్త ప్రజా డెయిరీ పథకాన్ని తీసుకురావాలన్నారు. డెయిరీ, ఫిషరీస్ సహకార సంస్థలుగా సేవలందించటంతో పాటు బహుళ ప్రయోజన యూనిట్‌గా కూడా పీఏసీఎస్‌లు పనిచేసేలా ఈ పథకాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 2058 పీఏసీఎస్‌లు మోడల్ బై–లాస్‌ను పెట్టుకున్నాయని కేంద్ర దేశీయ వ్యవహారాలు, సహకార మంత్రి తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని డ్రై ఏరియాలను కనుగొనడానికి నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ ఉపయోగించాలని, ఇది సహకార సంఘాల విస్తరణకు దోహదపడుతుందని ఆయన అన్నారు. కంప్యూటరీకరణ ద్వారా, ప్రతి పీఏసీఎస్‌ను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ)గా మార్చాలని, తద్వారా పీఏసీఎస్ చేపట్టే పలు కార్యక్రమాల ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఏపిలో 1112 కిలోల గంజాయి పట్టివేత.. 122 మందిపై కేసులు నమోదు

## –అనకాపల్లి 912 కిలోల గంజాయి స్వాధీనం
## –దీని విలువ రూ 45 లక్షలు
## –విజయవాడలో 200 కిలోల గంజాయి పట్టివేత
## –మొత్తం 122 మంది మీద కేసులు నమోదు

విజయవాడ, ఆగష్టు 26 : ఎపిలోని రెండు వేర్వేరు జిల్లాలలో భారీగా గంజాయిని పట్టుకున్నారు పోలీసులు.. అనకాపల్లి జిల్లాలో ఒడిశా నుంచి ఏపీకి లాకీలా తరలిస్తోన్న 912 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్



చేశారు. మరో ఐదుగురిని అరెస్టుచేయాల్సి ఉందని అనకాపల్లి జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 45లక్షలు ఉంటుందని వెల్లడించారు.

ఇక విజయవాడలో ఇప్పటివరకు సుమారు 200 కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నట్లు డీసీపీ హరికృష్ణ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న 120 మందిని అదుపులోకి తీసుకున్నామని, 35 కేసులు నమోదు చేశామని చెప్పారు. మత్తు పదార్థాలు సేవించే 150 ప్రాంతాలను గుర్తించామని, అనుమానాస్పదంగా ఉన్న ప్రాంతాల్లో నిఘా పెడుతున్నామన్నారు. ప్రజల్లో అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.

# హైడ్రానా..మజాకా...

## 18 ప్రాంతాల్లోని కబ్జాల నుంచి 43.94 ఎకరాల ప్రభుత్వ స్థలాలు స్వాధీనం

హైదరాబాద్ ఆగష్టు 26 )ఎక్స్ ప్రెస్ న్యూస్);హైడ్రా తీసుకున్న చర్యలు, కాపాడిన భూముల వివరాలతో కూడిన నివేదిక ప్రభుత్వానికి చేరింది. గత రెండు నెలల నుంచి చెరువుల్లో, పార్కుల్లో, ప్రభుత్వ భూముల్లో చేపట్టిన కూల్చివేతలు, కాపాడిన భూముల వివరాలను ఆ నివేదికలో వివరించారు. ఆదివారంప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తన నివేదికను అందజేశారు. ఓఆర్ఆర్ పరిధిలోని 8 మునిసిపల్ కార్పొరేషన్‌లు, 20 మునిసిపాలిటీలు, 33 పంచాయతీల పరిధిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు 18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు కమిషనర్ వెల్లడించారు.

జూన్ 27 నుంచి ఈనెల 24 వరకు చేపట్టిన కూల్చివేతలకుసంబంధించిన వివరాలను నివేదికలో పొందుపరిచారు. కూల్చివేతలు చేపట్టిన 18 ప్రాంతాల్లోని కబ్జాల నుంచి 43.94 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఆ నివేదికలో తెలిపారు.అందరూ ప్రముఖులే, ఆక్రమ నిర్మాణాలే..

హైడ్రా తీసుకున్న చర్యల్లో ముఖ్యంగా చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లతో పాటు పార్కు స్థలాలను కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలు ఉన్నాయని, ఇందులో పలువురు రాజకీయ నేతలు, సినీనటులు, క్రీడాకారులు కూడా ఉన్నట్టు హైడ్రా నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌ఓసిలు లేవు. అనుమతులు అంతకన్నా లేవు. కోర్టు కేసులు, క్రమబద్ధీకరణ లేకుండానే చెరువులను ఆక్రమించుకోవడం, నిర్మాణాలను చేపట్టడం ఈ చర్యలతో బహిర్గతమైనట్టు తెలిపినట్టు సమాచారం. వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని, సమగ్రంగా విచారణ చేపట్టిన అనంతరం చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన సందర్భంలో తెలియజేసినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కొందరు కేసులని, అనుమతులు ఉన్నాయని, ఎన్‌ఓసిలు తీసుకున్నామని చెబుతూ వ్యవస్థలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్టు రంగనాథ్ తెలిపారనేది సమాచారం.

### కూల్చివేతలు, కాపాడిన భూములు..

చింతల్ చెరువులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుడు రత్నాకరం సాయిరాజు అక్రమంగా నిర్మించిన 54 నిర్మాణాలను నేలమట్టం చేసి 3 ఎకరాల 5 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు ఆ నివేదికలో పొందుపరిచారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నందగిరిహిల్స్ పార్కు స్థలంలో ఎంఎల్‌ఏ నాగేందర్ మద్దతుదారుడు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించి 18 గుంటల భూమిని కాపాడినట్టు వెల్లడించారు. ఎంఐఎం పార్టీకి చెందిన బహదూర్‌పురా ఎంఎల్‌ఏ మహ్మద్ ముబీన్, ఎంఎల్‌సి మిరాజ్ రెహ్మత్ బేగ్‌కు చెందిన రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లి బూమ్‌రుఖ్ ఉద్ దౌలా చెరువులో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల రెండు భవనాలను, ఒకటి రెండంతస్థుల భవనంతో పాటు మరో భవనాన్ని నేలమట్టం చేసినట్టు రంగనాథ్ తన నివేదికలో వివరించారు. ఈ చెరువు పరిధిలో మొత్తం 46 అక్రమ కట్టడాలను తొలగించడం ద్వారా 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనంలోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు.

గండిపేట్ జలాశయం ఎఫ్‌టిఎల్ పరిధిలోని చిలుకూరు, ఖానాపూర్‌లలో కాంగ్రెస్‌కు చెందిన కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు సోదరుడు పల్లం ఆనంద్, కావేరి సీడ్స్ యజమాని జీవి భాస్కర్‌రావు, మంథని అసెంబ్లీ ఎంఎల్‌ఏగా పోటీ చేసిన సునీల్ రెడ్డి, ప్రో కబడ్డీ యజమాని అనుపమ అధికారికంగా అనుమతులు తీసుకోకుండా నిర్మించిన 8 భవనాలు, 14 తాత్కాలిక షెడ్లు, 4 ప్రహరీలను కూల్చివేసినట్టు తెలిపారు.

ఈ చర్యలతో ఖానాపూర్, చిల్కూరు ప్రాంతంలో గండిపేట్ జలాశయం ఎఫ్‌టిఎల్ పరిధిలోని 16 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా నివేదికలో వివరించారు. మాదాపూర్ తమ్మిడికుంట చెరువులో అనుమతులు లేకుండా ఎఫ్‌టిఎల్ పరిధిలో సినీనటుడు నాగార్జున అక్రమంగా నిర్మించిన ఎన్‌కన్వెన్షన్‌లో రెండు నిర్మాణాలను కూల్చివేసి 4 ఎకరాల 9 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఫిల్మ్‌నగర్ హౌసింగ్ సొసైటీకి చెందిన ప్రదేశంలోని పార్కు స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించి 16 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

మన్సూరాబాద్‌లో 2 గుంటలు, ఎంపి, ఎంఎల్‌ఏల కాలనీలో 6 గుంటలు, బంజారాహిల్స్ మిథిలానగర్‌లో ఎకరం 4 గుంటలు, ఫిల్మ్‌నగర్‌లోని బిజెఆర్ నగర్‌లో నాలాపై అక్రమంగా నిర్మించిన స్లాబ్‌ను కూల్చేసి 5 ఎకరాలు, గాజులరామారం మహదేవపురం వద్ద ఒక గుంట, గాజుల రామారం భూదేవిహిల్స్‌లో ఎకరం ఒక గుంట, అమీర్‌పేట్‌లో గుంట, చందానగర్ ఈర్ల చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న మూడంతస్థుల భవనం ఒకటి, నాలుగు అంతస్థుల భవనాలు రెండు కూల్చేసి 16 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన నివేదికలో తెలిపారు. బాచుపల్లి ఎర్రకుంటలో 29 గుంటలు, బోడుప్పల్ రెవెన్యూ భూమిలో 3 గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు ఆ నివేదికలో వివరించారు

# పేద విద్యార్థికి పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ రూ.లక్ష ఆర్థిక సాయం




చౌటుప్పల్. ఆగస్టు 26. (ఎక్స్ ప్రెస్ న్యూ స);చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పూర్వ పేద విద్యార్థిని మిర్యాలగూడెం మండలంలోని ఆలగడప గ్రామానికి చెందిన వెలువర్తి అక్షయ కు పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాలకుర్ల మురళి గౌడ్ పై చదువుల కోసం పాఠశాలలో ఉపాధ్యాయ సమక్షంలో విద్యార్థినికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వ్యవస్థాపకులు పాలకుర్ల మురళి మాట్లాడుతూ... విద్యార్థిని వై అక్షయ ఉన్నత చదువులతో పాటు సివిల్స్ చదువుటకుగాను ఈ విద్యార్థినికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇలాగే తమ ఫౌండేషన్ నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయ్యూరాలి గౌడ్ తెలిపారు. విద్యార్థులు అక్షయ మాదిరి గానే విద్యలో మంచి ప్రతిభ కనబరుచాలని ఆయన ఆకాంక్షించారు. నేటి విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికాలోని నావల్ సర్ఫేస్ వార్‌ఫేర్ సెంటర్‌ను సందర్శించిన రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ అమెరికా పర్యటనలో భాగంగా, టెన్నెస్సీలోని మెంఫిస్ వద్ద ఉన్న నావల్ సర్ఫేస్ వార్‌ఫేర్ సెంటర్‌లోని విలియం బి మోర్గాన్ లార్జ్ కావిటేషన్ ఛానల్(ఎల్‌సిసి)ను సందర్శించారు. జలాంతర్గాములు, టార్పెడోలు, నావికా ఉపరితల నౌకలు, ప్రొపెల్లర్లను పరీక్షించడానికి ఎల్‌సిసి ప్రపంచంలోని అతిపెద్ద, సాంకేతికంగా అధునాతన నీటి సొరంగ సదుపాయాలలో ఒకటి. అధికారులు రక్షణ మంత్రికి ఇందులోని సదుపాయాల గురించి వివరించారు. నీటి సొరంగంలో మంత్రి ప్రయాణించి అందులోని వ్యవస్థల గురించి తెలుసుకున్నారు.రాజ్‌నాథ్ సింగ్ వెంట అమెరికా లోని భారత రాయబారి, భారత నౌకాదళ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్, డిఆర్‌డిఓ డిఫెన్స్ టెక్నాలజీ కౌన్సిలర్ తదితరులు ఉన్నారు. నేవీ ఫర్ పాలసీకి చెందిన అమెరికా డిప్యూటీ అండర్ సెక్రటరీ ఆయనకు స్వాగతం పలకగా, ఎన్ఎస్‌డబ్ల్యూసీ కమాండర్, టెక్నికల్ డైరెక్టర్ ఆయనకు వివరించారు.

భారత్‌లో స్వదేశీ డిజైన్, అభివృద్ధి కోసం ఇలాంటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చలు చేస్తున్నారు.

# వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరికీ సులభంగా, అందుబాటులో, తేలిక పద్ధతిలో న్యాయాన్ని అందించడం చాలా ముఖ్యం

న్యూఢిల్లీ, ఆగష్టు 26:ఈ రోజు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో, రాజస్థాన్ హైకోర్టు ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. రాజస్థాన్ హైకోర్టు మ్యూజియాన్ని కూడా ఆయన ప్రారంభించారు.

మహారాష్ట్ర నుండి బయలు దేరిన సమయంలో వాతావరణం సరిగా లేనికారణంగా– జరిగిన ఆలస్యానికి చింతిస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రాజస్థాన్ హైకోర్టు ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగమైనందుకు సంతోషం వ్యక్తం చేసిన ఆయన, భారత రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రాజస్థాన్ హైకోర్టు 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదని అన్నారు. ఎందరో మహనుభావులు అందించిన న్యాయం, వారి చిత్తశుద్ధీ, అంకితభావాన్నీ గౌరవించుకునే సందర్భమిది అని ప్రధాన మంత్రి అన్నారు. “రాజ్యాంగం పట్ల దేశానికి ఉన్న విశ్వాసానికి నేటి కార్యక్రమం ఒక ఉదాహరణ'' అని, ఈ సందర్భంగా న్యాయ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేవారందరికీ, రాజస్థాన్ ప్రజలకూ ప్రధాని అభినందనలు తెలియజేశారు.

రాజస్థాన్ హైకోర్టు ఉనికి చారిత్రకంగా భారతదేశ ఐక్యత సంబంధించినదని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. 500కు పైగా రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి, భారతదేశాన్ని ఏర్పాటు చేసేందుకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషిని శ్రీ మోదీ గుర్తు చేశారు. జైపూర్, ఉదయపూర్, కోటా వంటి రాజస్థాన్‌లోని వివిధ సంస్థానాలు సొంతంగా నిర్వహించే ఉన్నత న్యాయస్థానాలను ఏకీకృతం చేసి, రాజస్థాన్ హైకోర్టును తీసుకొచ్చారన్నారు. “జాతీయ ఐక్యత భారతదేశ న్యాయ వ్యవస్థకు పునాది రాయి, దానిని బలోపేతం చేయడం దేశాన్ని, దాని వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తుంది” అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

న్యాయం చాలా సులభమైనదీ, స్పష్టమైనదీ, అయితే, కొన్నిసార్లు విధానాలు దానిని సంక్లిష్టంగా మారుస్తాయని ప్రధాన మంత్రి తెలిపారు. న్యాయాన్ని వీలైనంత సులభంగా, స్పష్టంగా అందించేందుకు అన్ని రకాల ప్రయత్నించడం మన సమష్టి బాధ్యత అని శ్రీ మోదీ అన్నారు. ఈ దిశగా భారతదేశం అనేక చరిత్రాత్మకమైన, కీలకమైన ప్రయత్నాలను చేపట్టిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనేక అసంబద్ధమైన వలస చట్టాలను ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన చెప్పారు.

దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత, వలసవాద ఆలోచనల నుండి బయటపడిన భారతదేశం, భారతీయ శిక్షాస్మృతి స్థానంలో భారతీయ న్యాయ సంహితను స్వీకరించిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ‘శిక్ష స్థానంలో న్యాయం’ అనే ఆదర్శంపై భారతీయ న్యాయ సంహిత ఆధారపడి ఉందని, ఇది భారతీయ ఆలోచనకు ఆధారమని ఆయన అన్నారు. భారతీయ న్యాయ సంహిత మానవ ఆలోచనను పురోగమింపజేస్తుందని, వలసవాద మనస్తత్వం నుండి మనల్ని విముక్తి చేస్తుందని శ్రీ మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ న్యాయ సంహిత స్ఫూర్తిని సాధ్యమైనంత ప్రభావవంతంగా చేయడం ఇప్పుడు మన బాధ్యత అని ఆయన సూచించారు.

భారతదేశం 10వ స్థానం నుండి ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు ఎదుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ గడిచిన దశాబ్దంలో దేశం వేగంగా రూపాంతరం చెందిందని ప్రధాని ఉద్ఘాటించారు. “నేడు, భారతదేశ కలలు పెద్దవి, పౌరుల ఆకాంక్షలు ఉన్నతమైనవి” అంటూ కొత్త భారతదేశ అవసరాలకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు, వ్యవస్థల ఆధునీకరణ ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ‘అందరికీ న్యాయం’ సాధించడం కూడా అంతే ముఖ్యం అని ఆయన అన్నారు. భారతదేశ న్యాయ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యమైన పాత్రను ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ‘ఈ-కోర్టుల’ ప్రాజెక్టును ఉదాహరణగా చెప్పారు. దేశంలో ఇప్పటి వరకు 18,000కు పైగా కోర్టులను కంప్యూటరీకరించామని, 26 కోట్లకు పైగా కోర్టు వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ద్వారా కేంద్రీకృత ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. మూడు వేలకు పైగా కోర్టు సముదాయాలు, 1200 కు పైగా జైళ్లను వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాలకు అనుసంధానం చేసినట్లు శ్రీ మోదీ చెప్పారు. కాగిత రహిత న్యాయస్థానాలు, ఇ-ఫైలింగ్, ఎలక్ట్రానిక్ సమన్ సేవ, వర్చువల్ హియరింగ్ కోసం సౌకర్యాలు కల్పిస్తూ వందలాది కోర్టులను కంప్యూటరీకరించిన ఈ దిశలో రాజస్థాన్ చేపడుతున్న పనుల వేగం పట్ల కూడా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న న్యాయస్థానాల ప్రక్రియలు నిదానంగా సాగేవని ప్రస్తావిస్తూ, సాధారణ పౌరులపై భారాన్ని తగ్గించేందుకు దేశం తీసుకున్న ప్రభావవంతమైన చర్యలు భారతదేశంలో న్యాయంపై కొత్త ఆశను నింపాయని ప్రధాని పేర్కొన్నారు. దేశం న్యాయ వ్యవస్థను నిరంతరం సంస్కరించడం ద్వారా ఈ కొత్త ప్రయత్నాలను కొనసాగించాలని ప్రధాన మంత్రి ఉద్బోధించారు. శతాబ్దాల నాటి మన మధ్యవర్తిత్వ ప్రక్రియను తాను గతంలో అనేక సందర్భాల్లో ప్రస్తావించానని ప్రధాని గుర్తు చేశారు. “ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం” యంత్రాంగం నేడు దేశంలో తక్కువ ఖర్చుతో శీఘ్ర నిర్ణయాలకు ముఖ్యమైన మార్గంగా మారిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ ప్రత్యామ్నాయ వివాద యంత్రాంగ వ్యవస్థ దేశంలో సులభతరం జీవనంతో పాటు, సులభతర న్యాయాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. చట్టాలను సవరించడం, కొత్త నిబంధనలను జోడించడం ద్వారా ప్రభుత్వం ఈ దిశగా అనేక చర్యలు చేపట్టిందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. న్యాయవ్యవస్థ మద్దతుతో ఈ వ్యవస్థలు మరింత పటిష్టంగా మారుతాయని శ్రీ మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. “జాతీయ సమస్యలపై అప్రమత్తంగా, చురుకుగా ఉండాలనే నైతిక బాధ్యతను న్యాయవ్యవస్థ స్థిరంగా నిర్వహిస్తోంది” అని ప్రధాన మంత్రి అన్నారు. జమ్మూ కాశ్మీర్ నుండి ఆర్టికల్ 370 రద్దు భారతదేశం ఏకీకరణకు సరైన ఉదాహరణ అని ఆయన అన్నారు. మానవీయమైన సీఏఏ చట్టాన్ని కూడా ప్రస్తావించారు. కోర్టు నిర్ణయాలు సహజ న్యాయంపై తమ వైఖరిని స్పష్టం చేశాయని అన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు ‘దేశం ముందు’ అనే సంకల్పాన్ని బలోపేతం చేశాయని ప్రధాన మంత్రి శ్రీ మోదీ స్పష్టం చేశారు. ఎర్రకోట నుండి తన ప్రసంగంలో ప్రధాని ప్రస్తావించిన సెక్యులర్ సివిల్ కోడ్ గురించి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయాన్ని లేవనెత్తినప్పటికీ, భారతదేశ న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ దానికి అనుకూలంగా వాదిస్తూనే ఉందని అన్నారు. జాతీయ సమైక్యత విషయంలో కోర్టు వైఖరి పౌరులలో విశ్వాసాన్ని నింపుతుందని ఆయన అన్నారు.

21వ శతాబ్దపు భారతదేశంలో ‘సమగ్రత’ అనే పదం ప్రధాన పాత్ర పోషించబోతోందని ప్రధాని తెలిపారు. “రవాణా, డేటా, ఆరోగ్య వ్యవస్థల ఏకీకరణ – దేశంలోని విడివిడిగా పని చేస్తున్న అన్ని ఐటి వ్యవస్థలు ఏకీకృతం కావాలి. పోలీస్, ఫోరెన్సిక్స్, ప్రాసెస్ సర్వీస్ మెకానిజమ్స్. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం నుండి జిల్లా కోర్టుల వరకు అందరూ కలిసి పని చేయాలి”, అని ప్రధాన మంత్రి ఉద్బోధించారు. ఈ రోజు రాజస్థాన్‌లోని అన్ని జిల్లా కోర్టులలో ప్రారంభమైన ఇంటిగ్రేషన్ ప్రాజెక్టుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి భారతదేశంలో నిరుపేదల సాధికారత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పరీక్షించే సూత్రంగా మారిందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్లలో భారతదేశం అనేక గ్లోబల్ ఏజెన్సీలు, సంస్థల నుండి ప్రశంసలు పొందిందని ఆయన అన్నారు. డీబీటీ నుండి యూపీఐ వరకు అనేక రంగాలలో భారతదేశం పనిచేస్తూ, గ్లోబల్ మోడల్‌గా ఎదిగిందని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. న్యాయ వ్యవస్థలో కూడా అదే అనుభవాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ దిశలో, సాంకేతికత, చట్టపరమైన పత్రాలను తమ సొంత భాషలో పొందడం పేదల సాధికారత కోసం అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మారుతుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వం ‘దిశ’ అనే వినూత్న పరిష్కారాన్ని కూడా ప్రోత్సహిస్తోందని, ఈ ప్రచారంలో సహాయం చేయడానికి న్యాయ విద్యార్థులు, ఇతర న్యాయ నిపుణులను ఆహ్వానించారు. చట్టపరమైన పత్రాలు, తీర్పులను స్థానిక భాషల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కృషి చేయాల్సి ఉందని కూడా ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. న్యాయపరమైన పత్రాలను 18 భాషల్లోకి అనువదించగలిగే సాఫ్ట్ వేర్ సహాయంతో భారత సుప్రీంకోర్టు ఇప్పటికే దీనిని ప్రారంభించిందని ఆయన తెలిపారు. న్యాయవ్యవస్థ చేపట్టిన అన్ని విశిష్ట ప్రయత్నాలను శ్రీ మోదీ ప్రశంసించారు.

న్యాయస్థానాలు సులభతర న్యాయ విధానాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాయని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. “వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరికీ సులభంగా, అందుబాటులో, తేలిక పద్ధతిలో న్యాయాన్ని అందించడం చాలా ముఖ్యం'' అని శ్రీ మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

# మహారాష్ట్ర సంప్రదాయాలు దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి: ప్రధాని శ్రీ మోదీ

న్యూఢిల్లీ, ఆగష్టు 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు మహారాష్ట్రలోని జల్గావ్‌లో నిర్వహించిన లఖ్ పతి దీదీ సమ్మేళన్ (లక్షాధికార సోదరీమణుల సమావేశం)లో పాల్గొన్నారు. మూడో పర్యాయం అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల లక్షాధికారులైన 11 లక్షలమంది సోదరీమణులకు ధ్రువ పత్రాలను అందించి సత్కరించింది.

దేశవ్యాప్తంగా ఈ పథకం ద్వారా లక్షాధికారులైన మహిళలతో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రూ. 2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేశారు. దీని ద్వారా 4.3 లక్షల స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి)లోని 48 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుతుంది. 2.35 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 25.8 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూర్చే రూ. 5,000 కోట్ల బ్యాంకు రుణాలను కూడా ఆయన పంపిణీ చేశారు. లఖ్‌పతి దీదీ యోజనను ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటికే కోటి మంది మహిళలను లక్షాధికార మహిళల్ని చేశారు. మూడు కోట్ల మంది మహిళల్ని లక్షాధికార మహిళలుగా చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.

ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వచ్చిన మాతృమూర్తులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ప్రసంగాన్ని కొనసాగించడానికి ముందు, నేపాల్‌లోని తనహున్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని సంతాపం తెలిపారు. ఈ ప్రమాదంలో జల్గావ్‌కు చెందిన పలువురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. దుర్ఘటన జరిగిన వెంటనే భారతదేశ అధికారులు, నేపాల్ అధికారులను సంప్రదించారని, కేంద్ర మంత్రి రక్షతాయ్ ఖడ్సేను నేపాల్‌కు పంపించడం జరిగిందని ప్రధాని తెలియజేశారు. వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో మృతదేహాలను తీసుకొచ్చామని, క్షతగాత్రులను ఆదుకుంటున్నామని చెప్పారు. వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

లఖపతి దీదీ మెగా కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మాతృమూర్తులను, సోదరీమణులను చూస్తూ సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, ఈ రోజున దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఎస్‌హెచ్‌జి మహిళలకు రూ. 6 వేల కోట్లను పంపిణీ చేశామని అన్నారు. ఈ భారీ నిదులు చాలా మంది మహిళలు లఖ్ పతి దీదీలుగా అవతరించడానికి ప్రోత్సాహమిస్తాయని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

మహారాష్ట్ర మాతృమూర్తులు , సోదరీమణులు, రాష్ట్రానికి చెందిన అద్భుతమైన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నారని ప్రధాని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. “మహారాష్ట్ర సంప్రదాయాలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందాయి” అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఇటీవల పోలాండ్ పర్యటనలో మహారాష్ట్ర సంస్కృతిని ప్రత్యక్షంగా చూశానంటూ ఆయన చెప్పారు. మహారాష్ట్ర ప్రజలను పోలాండ్ ప్రజలు ఎంతో గౌరవిస్తారని అన్నారు. కొల్హాపూర్ ప్రజల సేవ, ఆతిథ్యానికి ముగ్ధులైన పోలాండ్ ప్రజలు వారికి అంకితం చేసిన కొల్హాపూర్ మెమోరియల్ గురించి ప్రధాని మాట్లాడారు. పోలాండ్ కు చెందిన వేలాది మంది మహిళలు, పిల్లలకు శివాజీ మహారాజ్ నిర్దేశించిన సంప్రదాయాలను అనుసరించి కొల్హాపూర్ రాజకుటుంబం ఆశ్రయం కల్పించిందని చెబుతూ రెండో ప్రపంచ యుద్ధంనాటి ఘటనను గుర్తు చేశారు ప్రధాన మంత్రి. తన పర్యటన సమయంలో అలాంటి పరాక్రమ కథలు అక్కడివారు తనకు చెప్పినప్పుడు గర్వించానని ప్రధాని అన్నారు. నేటి పౌరులు అదే బాటలో పయనించాలని, రాష్ట్ర పేరును ప్రపంచ స్థాయిలో నిలపడానికి నిరంతరం కృషి చేయాలని ప్రధాని కోరారు.

ధైర్యవంతులు, సాహసవంతులైన మహిళల చేత మహారాష్ట్ర సంస్కృతి తయారైందని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మహారాష్ట్ర మాతృశక్తిని చూసి మొత్తం భారతదేశం స్ఫూర్తి పొందిందని ఆయన అన్నారు. “మన జలగావ్ వార్కారీ సంప్రదాయానికి చెందిన పుణ్యక్షేత్రం. ఇది గొప్ప సాధువు ముక్తాయ్ జన్మించిన భూమి అని ప్రధాని అన్నారు. ఆమె సాధించిన విజయాలు, చేసిన తపస్సు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

ఇప్పటికి కూడా బహినాబాయి కవితలు మూస పద్ధతులకు అతీతంగా ప్రజలు ఆలోచించేలా చేస్తున్నాయని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. “మహారాష్ట్రలోని ఏ మూలనైనా సరే, చరిత్రలో ఏ కాలంలోనైనా సరే, మాతృశక్తి సహకారం సాటిలేనిది” అని ప్రధాన మంత్రి ప్రశంసించారు. మహారాష్ట్రలోని మాతృశక్తి గురించి మరింత విశదీకరించిన శ్రీ మోదీ, మాతా జిజియాబాయి ఛత్రపతి శివాజీ జీవితానికి దిశానిర్దేశం చేశారని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యత లేని రోజుల్లో మహారాష్ట్రకు చెందిన సావిత్రీబాయి పూలే చేసిన కృషి, మహిళా విద్యకు, వారి ప్రగతికి దోహదం చేసిందని ప్రధాని గుర్తు చేశారు.

భారతదేశ మహిళా శక్తి ఎల్లప్పుడూ సమాజంతోపాటు దేశ భవిష్యత్తును నిర్మించడంలో దోహదపడుతుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. “ఈ రోజు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడానికి కృషి చేస్తున్నదని, ఇందుకోసం మహిళా శక్తి మరోసారి ముందుకు వచ్చింది” అని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. మహారాష్ట్ర మహిళల కృషిని ప్రశంసిస్తూ “మీ అందరిలో రాజమాత జిజియాబాయి, సావిత్రీబాయి పూలేలను చూస్తున్నాను” అని ప్రధాని అన్నారు.

2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో తాను మహారాష్ట్రలో పర్యటించిన విషయాన్ని గుర్తుచేసుకున్న శ్రీ మోదీ

ఆ సమయంలో 3 కోట్ల మంది లఖ్‌పతి దీదీలను (లక్షాధికార మహిళల్ని) సృష్టించాలనే ఆకాంక్షను తాను వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత 10 ఏళ్లలో 1 కోటి మంది లఖ్ పతి దీదీలను తయారు చేయగా, గత రెండు నెలల్లోనే 11 లక్షల మంది కొత్త లఖ్‌పతి దీదీలను సృష్టించామని తెలిపారు. మహారాష్ట్రలో కూడా లక్ష లఖ్‌పతి దీదీలను తయారు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి ప్రశంసించారు. అనేక కొత్త పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా మహారాష్ట్రలోని మహిళలకు సాధికారత కల్పించి బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల బృందం మొత్తం కలిసి వచ్చిందని ప్రధాని నొక్కిచెప్పారు.

లఖ్‌పతి దీదీ ప్రచారం కేవలం మాతృమూర్తుల, సోదరీమణుల ఆదాయాన్ని పెంపొందించే మార్గం కాదని, కుటుంబాన్ని, భవిష్యత్తు తరాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక మెగా క్యాంపెయిన్ అని ప్రధాని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మారుస్తోందని అన్నారు. “ సంపాదించడం ప్రారంభించినప్పుడు సమాజంలో తన సామాజిక స్థానం ఉన్నతంగా ఉంటుందనే విషయం ఇక్కడ ఉన్న ప్రతి మహిళకు తెలుసు అని ప్రధాని అన్నారు. ఆదాయం పెరుగుదలతో కుటుంబ కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. “ఒక సోదరి లఖ్‌పతి దీదీగా మారినప్పుడు మొత్తం కుటుంబం పరిస్థితులు మారిపోయి అభివృద్ధి చెందుతుంది” అని ఆయన చెప్పారు.

భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో నేటి మహిళలు చేస్తున్న కృషిని గుర్తుచేసిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, గతంలో మహిళల అభివృద్ధి పట్ల జరిగిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. దేశంలోని కోట్లాది మంది మహిళలకు ఎలాంటి ఆస్తి లేదని, ఈ విషయం చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి కావాల్సిన బ్యాంకు రుణాలు పొందడంలో కీలక అడ్డంకిగా మారిందని ఆయన పేర్కొన్నారు. “అందుకే, మహిళలపై భారాన్ని తగ్గిస్తామంటూ నేను ప్రతిజ్ఞ చేశాను, మా ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటిగా మహిళల ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంది” అని ప్రధాన మంత్రి అన్నారు. ఏడు దశాబ్దాల పాటు పాలించిన గత ప్రభుత్వాల పాలనతో ప్రస్తుత ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనను పోల్చిన ప్రధాని, ప్రస్తుత ప్రభుత్వం మహిళల ప్రయోజనాల కోసం గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా కృషి చేసిందని వ్యాఖ్యానించారు.

పేదల ఇళ్లను మహిళల పేరు మీద రిజిస్టర్ చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. ఇప్పటి వరకు నిర్మించిన 4 కోట్ల ఇళ్లకు సంబంధించి చాలా వరకు మహిళల పేరుతోనే రిజిస్టర్ చేసినవేనని శ్రీ మోదీ ప్రత్యేకంగా చెప్పారు. త్వరలో నిర్మించనున్న 3 కోట్ల ఇళ్లను కూడా చాలా వరకు మహిళల పేరు మీదే నమోదు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

బ్యాంకింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలను ప్రత్యేకంగాప్రస్తావించి శ్రీ నరేంద్ర మోదీ, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజనలో కూడా అత్యధిక బ్యాంకు ఖాతాలు మహిళల పేరుతోనే ప్రారంభించనవని అన్నారు. ప్రధాన్ మంత్రి ముద్రా యోజన లబ్ధిదారుల్లో 70 శాతం మంది భారతదేశ మాతృమూర్తులు, సోదరీమణులే అని ఆయన స్పష్టం చేశారు.

మహిళలకు రుణాలు ఇచ్చే విషయంలో గతంలో తనను ఎలా హెచ్చరించారో గుర్తు చేసిన ప్రధాని, మాతృశక్తిపై తనకు పూర్తి నమ్మకం ఉందని, వారు రుణాలు తప్పకుండా తిరిగి చెల్లిస్తారని శ్రీ మోదీ అన్నారు. రుణాలను తిరిగి చెల్లించడంలో మహిళల స్పందన చూసి సంతోషించామని, అందుకే తన ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్రా యోజన రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచిందని తెలిపారు.

వీధి వ్యాపారుల కోసం ప్రారంభించిన స్వానిధి పథకం గురించి ప్రధాని మాట్లాడుతూ, స్వానిధిలో కూడా గ్యారెంటీ లేకుండా రుణాలు ఇస్తున్నామని , ఈ పథకం ప్రయోజనాలు మహిళలకు చేరాయని స్పష్టం చేశారు. హస్త కళల రంగంలో ఉన్న అనేక మంది విశ్వకర్మ కుటుంబాల మహిళలకు తమ ప్రభుత్వం ఎలాంటి హామీ లేకుండానే ప్రయోజనాలను అందించిందని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు.

సఖీ మండళ్లనూ, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యతను ఇంతకు ముందు గుర్తించలేదని, అయితే అవి నేడు భారత ఆర్థిక వ్యవస్థలో భారీ శక్తిగా ఎదుగుతున్నాయని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. దేశంలో ప్రతి గ్రామం, గిరిజన ప్రాంతం అక్కడి మహిళా స్వయం సహాయక సంఘాలు తీసుకువచ్చిన సానుకూల మార్పులకు సాక్ష్యంగా ఉన్నాయని ప్రధాని స్పష్టం చేశారు.. గత పదేళ్లలో పది కోట్ల మంది మహిళలు తమ ఉద్యమంలో భాగస్వాములయ్యారని, తక్కువ వడ్డీకే రుణాలు పొందేందుకు వీలుగా బ్యాంకింగ్ వ్యవస్థలో వారిని భాగస్వామ్యులుగా చేశామని ఆయన తెలియజేశారు. స్వయం సహాయక సంఘాలకు 2014లో రూ.25 వేల కోట్ల లోపు బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, గత పదేళ్లలో రూ.9 లక్షల కోట్లకు ఆ సంఖ్య చేరుకుందని ప్రధాని వివరించారు. ప్రభుత్వం అందించే ప్రత్యక్ష సాయాన్ని కూడా దాదాపు 30 రెట్లు పెంచినట్లు ఆయన తెలిపారు.

నేడు మాతృమూర్తులు, సోదరీమణులు పోషిస్తున్న పాత్రలు పెరిగాయాని ప్రధాన మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతి గ్రామంలో బ్యాంక్ సఖీలున్నారని దేశవ్యాప్తంగా 1.25 లక్షల మందికి పైగా బ్యాంకు సఖీలు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ లను ఉపయోగిస్తున్న మహిళలు డ్రోన్ పైలట్‌లుగా మారారని, పశువుల పెంపకందారులకు సహాయం చేయడానికి 2 లక్షల మంది పశు సఖీలకు శిక్షణ ఇస్తున్నామని ఆయన ఉదాహరణలు ఇచ్చారు. ఆధునిక వ్యవసాయం, సహజ వ్యవసాయం చేసేలా నారీశక్తికి నాయకత్వం అందించడం కోసం చేసిన “కృషిసఖీ” కార్యక్రమాన్ని ప్రారంభించడం గురించి కూడా ప్రధాన మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో దేశంలోని ప్రతి గ్రామంలో ఉండేలా దేశవ్యాప్తంగా లక్షలాది మంది కృషి సఖీలను ప్రభుత్వం తయారు చేయబోతున్నదని అన్నారు. ఈ ఉద్యమాలు మహిళలకు ఉపాధి కల్పిస్తాయని, వారి విశ్వాసాన్ని పెంచుతాయని ప్రధాని అన్నారు. మహిళా శక్తి గురించి సమాజంలో కొత్త ఆలోచనలు రూపుదాలుస్తున్నాయని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

గత నెలలో సభ ఆమోదించిన కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడిన ప్రధాని, మహిళలకు సంబంధించిన పథకాలకు రూ.3 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఫ్యాక్టరీలు, కార్యాలయాల్లో పని చేసే మహిళలకోసం వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయడం, పిల్లలకు క్రచ్ సదుపాయాలు వంటి ప్రత్యేక సౌకర్యాలను కల్పించడం కోసం తీసుకున్న నిర్ణయాలను ఆయన ప్రస్తావించారు. ఒకప్పుడు మహిళలను దూరం పెడుతూ వారిని పరిమితం చేసిన అన్ని రంగాలను నేడు వారి కోసం తెరవడానికి నేటి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

# త్వరలో నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక-కేశినేని చిన్ని



అమరావతి, ఆగష్టు 26 :త్వరలోనే నందిగామ, కొండపల్లి మున్సిపాలిటీలకు సంబంధించి చైర్మన్ల ఎన్నిక జరగనుందని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాద్ (చిన్ని) ప్రకటించారు. దీనికి సంబంధించి ఎన్నికల అధికారులతో త్వరలోనే భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ లోని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆయన సోమవారం ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతో పాటు కూటమి నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

నందిగామ ప్రాంతానికి అత్యంత అవసరమైన వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. నందిగామ, జగ్గయ్య పేట పరిధిలోని ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించే సమస్య దీని ద్వారా తీరుతుందన్నారు. నందిగామ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు జరిపించేందుకు త్వరలోనే ఎన్నికల అధికారులను కలిసి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కూటమిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అందరితో సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని శివనాద్ కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజల నుండి వారి ప్రాంతంలోనే ఎదురుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఆదర్శప్రాయుడు చిట్టెం నర్సిరెడ్డి.. ఎంపీ డీకే అరుణ



మహబూబ్‌నగర్, ఆగష్టు 26 :ఆదర్శప్రాయుడు, క్రమశిక్షణకు మారుపేరు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి అని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ అన్నారు. దివంగత చిట్టెం నర్సిరెడ్డి 75వ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని మినీ ట్యాంకర్ వద్ద విగ్రహ పునఃప్రతిష్ట ప్రారంభోత్సవం వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి ఇవాళ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ? మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా పంచాయతీ సమితి అధ్యక్షుడిగా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నర్సిరెడ్డి సేవలను కొనియాడారు. ఆయన కృషివల్లే కృష్ణానదిపై లెఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ప్రారంభించుకోవడం జరిగిందని సంగంబండ రిజర్వాయర్ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేదన్నారు. నేడు నియోజకవర్గం సస్యశ్యామలం కావడానికి నర్సిరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు.

క్రమశిక్షణకు మారు పేరుగా అభివృద్ధికి ఆదర్శప్రాయుడుగా తన రాజకీయ జీవితంలో సాగిందని నేడు ఆయన జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషదాయమన్నారు. నర్సిరెడ్డి కూతురుగా విగ్రహావిష్కరణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మక్తల్, నారాయణపేట నియోజకవర్గం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు చిట్టెం కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

